సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు




టాలెంట్ ఎవడి అబ్బా సొత్తు కాదు..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | గురువారం 02 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 336/ పేజీలు : 8 / వెల : రూ.5/-





## రూ.2,323 కోట్లతో రాజధానిలో

# పనుల జాతర

**టెండర్లు పిలిచిన సీఆర్డీఏ, ఏడీసీ**

**అమరావతి:** అమరావతి పునర్నిర్మాణంలో భాగంగా కొత్త ఏడాది తొలిరోజున పలు పనులకు ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు(ఏడీబీ) రుణంతో రాజధానిలో చేపట్టబోయే ఐదు పనులకు సీఆర్డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏడీసీ) వేర్వేరుగా బుధవారం టెండర్లు ఆహ్వానించాయి. రూ.2,323.25 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టాయి. సీఆర్డీఏ ఆధ్వర్యంలో రెండు ఎల్పీఎస్ జోన్లలో మౌలిక వసతుల కల్పన, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అఖిల భారత సర్వీసు అధికారుల నివాస సముదాయాల్లో మిగిలిన పనులు చేసేందుకు బిడ్లను ఆహ్వానించారు. ఈ నెల 22 మధ్యాహ్నం 2 గంటల వరకు టెండర్ల దాఖలుకు అవకాశం కల్పించారు. అదేరోజు సాయంత్రం 4 గంటలకు సాంకేతిక బిడ్లను తెరవనున్నారు. వరద నియంత్రణ, ట్రంక్ ఇన్‌ఫ్రా పనుల కోసం ఏడీసీ టెండర్లు పిలిచింది. రాజధాని నగరం జోన్ 1ఏ పరిధి నెక్కల్లులోని కొంతభాగంలో ఎల్పీఎస్ లేఔట్లలో రోడ్లు, తాగునీటి సరఫరా, డ్రెయిన్లు, విద్యుత్తు, ఇంటర్నెట్ కేబుల్ వేసేందుకు డక్ట్‌ల నిర్మాణం, అవెన్యూ ప్లాంటేషన్ తదితర పనుల్ని రూ.448.32 కోట్లతో చేపట్టనున్నారు. జోన్ 1బి ప్రాంతం నెక్కల్లు, శాఖమూరులోని ఎల్పీఎస్ లేఔట్లలోని కొన్నిభాగాల్లో తాగునీటి పైపులైన్లు, పచ్చదనం అభివృద్ధి, తాగునీరు, మురుగునీరు,

..2వ పేజీలో


## సీఎం మాటిస్తే సీన్ ఇలా ఉంటది..

# దటీజ్ సీబీఎన్



సీఎం చంద్రబాబు మంగళవారం పల్నాడు జిల్లా యలమందలో పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన ఏడుకొండలు ఇంటికి వెళ్లి కాఫీ పెట్టి ఇచ్చి ఆయన ఆర్థిక పరిస్థితిపై ఆరా తీశారు. ఏడుకొండలు సైకిల్ షాపు నడుపుకుంటున్నట్లు చెప్పాడు. ఆపై ఏం కావాలని చంద్రబాబు అడిగ్గా.. సైకిల్, మోటారు వాహనాలకు గాలి పెట్టేందుకు అవసరమైన ఎయిర్ కంప్రెసర్ కావాలని కోరాడు. ఆ తర్వాత ఇంటిని కూడా చంద్రబాబు పరిశీలించారు. అనంతరం ప్రజా వేదిక సమావేశంలో ఏడు కొండలు ఆర్థిక పరిస్థితిని వివరించిన సీఎం ఏడుకొండలు వృత్తికి ఉపయోగపడే ఎయిర్ కంప్రెసర్ ప్రభుత్వమే కొని ఇస్తుందని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఐదారు లక్షల రూపాయల ఖర్చైనా ఇంటి నిర్మాణం చేయిస్తామన్నారు. ప్రభుత్వం నుంచి ఇవ్వాల్సిన మొత్తాన్ని ఇస్తూనే పార్టీ నుండి కూడా అందిస్తామని ప్రకటించారు. ఆ తర్వాత తాను ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ కలెక్టర్ అరుణ్ బాబుకు ప్రత్యేకంగా చెప్పారు.

సీఎం సమావేశంలో ప్రకటించడంతో ఆ సమావేశం పూర్తయ్యేలోపే ఐదు లక్షల రూపాయల చెక్ అందించారు. అయితే ఏడుకొండలు సైకిల్ షాపుకు అవసరమైన ఎయిర్ కంప్రెసర్‌రను కలెక్టర్ అరుణ్ బాబు జాప్యం చేయకుండా బుధవారం అందించారు. స్వయంగా కలెక్టర్ అరుణ్ బాబే ఏడుకొండలు ఇంటికి వెళ్లి ఎయిర్ కంప్రెసర్ పరికరాన్ని ఇచ్చారు. అరవై వేల రూపాయల విలువైన కంప్రెసర్ అందివ్వటంతో ఆ కుటుంబం సంతోషం వ్యక్తం చేసింది.



బాబు మాట ఇచ్చారు. ఇక అధికారులు లేట్ చేస్తారా చెప్పండి.. తర్వాతి రోజే మాట నిలబెట్టుకున్నారు. దీంతో ఆ పేద కుటుంబం ఆనందం అంతా ఇంతా కాదు. పాలనను ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు స్పీడుకు.. అధికారులు కూడా అంతే జోరుగా కదులుతున్నారు. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి...

రెండు మూడు నెలల సమయం పడుతుందని అంతా అనుకున్నా సీఎం హామీ ఇచ్చిన వెంటనే రెండు హామీలు అమలు కావడంతో ఆ కుటుంబ సభ్యులు తబ్బిబ్బైపోతున్నారు. సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటామంటున్నారు.



# కక్ష సాధింపు నా లక్ష్యం కాదు

- జగన్‌పై చర్యకు సెకి ఒప్పందం లడ్డూ లాంటి అవకాశం
- అయినా.. కాలు దువ్వడం లేదు
- అరెస్టే లక్ష్యమైతే అధికారంలోకి రాగానే చేసేవాడిని
- వైకాపా ప్రభుత్వం భూవివాదాల తేనెతుట్టెను కదిపింది
- వాటిని ఒక్కొక్కటిగా చక్కదిద్దుకుంటూ వస్తున్నాం
- విలేకర్లతో ఇష్టాగోష్ఠిలో సీఎం చంద్రబాబు వెల్లడి

2

గత ప్రభుత్వంలో పాలకులు చేసిన తప్పుల్ని పునరావృతం చేయడానికి నేను సిద్ధంగా లేను. నాయకుడు అందరు చెప్పిందీ వినాలి. సుస్థిరమైన నమూనా ఏర్పాటు చేయాలి. పార్టీ 40 ఏళ్లకుపైగా మనుగడ సాగించిందంటే దానివల్లే.. -చంద్రబాబు

గత ప్రభుత్వ హయాంలో తీవ్ర ఆరోపణలున్న వైకాపా నాయకులు కొందరు ఇప్పుడు కూటమి పార్టీల్లో ఏదో ఒకదానిలో చేరడం వల్ల ప్రజల్లో వ్యతిరేకత రాదా? అన్న విలేకరుల ప్రశ్నకు... ' 'సంకీర్ణంలో కొన్ని సమస్యలు ఉంటాయి. వాటిపై మాట్లాడుకుని, పరిష్కరిస్తాం" అని చంద్రబాబు బదులిచ్చారు.

**అమరావతి:** వైకాపా ప్రభుత్వ హయాంలో సెకితో సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకునేందుకు రూ.కోట్లలో లంచాలు తీసుకున్నట్టు జగన్‌పై వచ్చిన ఆరోపణలు... ఆయనపై చర్య తీసుకోవడానికి తనకు లడ్డూ లాంటి అవకాశమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కక్ష తీర్చుకోవడం, జగన్‌ను అరెస్టు చేయడమే తన లక్ష్యమైతే అధికారంలోకి రాగానే ఆ పని


## నూతన సంవత్సరంలో ఏపీ సీఎం చంద్రబాబు తొలి సంతకం

# దేనిపైనో తెలుసా..?

- ఆంధ్రప్రదేశ్‌లో పాలనపై ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది
- సంస్కరణలు తీసుకురావడమే కాదు.. అవి ప్రజలకు ఎలా? ఎంతమేరకు చేరుతున్నాయి?
- అమలు చేయడంలో అధికారులు ఎలా వ్యవహరిస్తున్నారు?
- వీటన్నింటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా దృష్టిపెట్టారు
- ప్రజల సమస్యలపై వాస్తవ పరిస్థితిని తెలుసుకుంటున్నారు
- పేదలకు మెరుగైన వైద్యం కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు

2లో

ఆంధ్రప్రదేశ్‌లో పాలనపై ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. సంస్కరణలు తీసుకురావడమే కాదు.. అవి ప్రజలకు ఎలా? ఎంతమేరకు చేరుతున్నాయి?.. అమలు చేయడంలో అధికారులు ఎలా వ్యవహరిస్తున్నారు?. వీటన్నింటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా దృష్టిపెట్టారు. ప్రజల సమస్యలపై వాస్తవ పరిస్థితిని తెలుసుకుంటున్నారు. ఈ క్రమంలో పేదలకు మెరుగైన వైద్యం కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2025 నూతన సంవత్సరం ఓ ప్రత్యేక శుభారంభంగా మారింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతన సంవత్సరంలో తన తొలి సంతకాన్ని ప్రజల ప్రయోజనానికి అంకితమిచ్చారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నిధుల విడుదలకు సంబంధించిన ఫైలుపై సంతకం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. పేద వర్గాలకు సాయం అందించడానికి తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటానని మరోసారి తెలిపారు.

**1600 మంది బాధితులకు రూ. 24 కోట్లు..!...** ముఖ్యమంత్రి నూతన సంవత్సర తొలి సంతకంతో 1,600 మంది దరఖాస్తుదారులకు రూ. 24 కోట్ల మేర నిధులు విడుదల అయ్యాయి. గత ఏడాది డిసెంబర్ 31 వరకు ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు విడుదల చేసింది. దీంతో 7,523 మంది పేద వర్గాలకు లబ్ధి చేకూరింది. తాజాగా విడుదల చేసిన సీఎంఆర్ఎఫ్ నిధుల మొత్తం రూ. 124.16 కోట్లకు చేరింది. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లబ్ధి పొందిన వారి సంఖ్య 9,123 గా నమోదైంది.

**సీఎంఆర్ఎఫ్ ప్రాధాన్యత...** సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలో ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలకు పలు అవసరాలు నెరవేర్చడానికి సాయం అందిస్తున్నారు.

## ఏకంగా 16మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల సస్పెన్షన్.. కాదు.. కాదు..

# సర్వీస్ నుంచి తొలగింపు..

# షాకిచ్చిన సర్కార్..!

- ఉపాధ్యాయుల తీరుతో ఇటీవల విద్యా శాఖకే మాయని మచ్చలు
- ఏకంగా సర్వీస్ నుంచి రిమూవ్ అయ్యారు
- ఈ పెద్ద ఎత్తున టీచర్లను తొలగించడం తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారింది
- కొందరు ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు..
- ఉపాధ్యాయులు పాఠశాలలకు రాకుండానే రాజభోగాలు అనుభవిస్తున్నారు
- విచారణ జరిపిన రాష్ట్ర విద్యాశాఖ చర్యలు చేపట్టింది
- సమాధానం ఇవ్వాలంటూ ఐదు దఫాలుగా వీరికి నోటీసులు ఇచ్చినా స్పందించలేదు
- గైర్హాజరుపై సదరు ఉపాధ్యాయులు ఎలాంటి సమాధానం కూడా ఇవ్వలేదు




ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన వారే పక్కదారి పట్టారు. విధులకు హాజరు కాకుండా డుమ్మా కొట్టారు. సమాధానం ఇవ్వాలంటూ పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించలేదు. దీంతో చర్యలు చేపట్టిన విద్యాశాఖ 16మంది ఉపాధ్యాయులను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

..2వ పేజీలో


సూర్య



### నూతన సంవత్సరంలో ఏపీ సీఎం చంద్రబాబు తొలి సంతకం

# దేనిపైనో తెలుసా..?

1. ఆరోగ్య చికిత్సల కోసం అత్యవసర ఆర్థిక సాయం. 2. పేద కుటుంబాలకు తక్షణ సహాయం. 3. ఇతర అత్యవసర అవసరాలకు నిధుల అందుబాటు.



ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలోనూ సీఎంఆర్ఎఫ్ ప్రాధాన్యతను సూచిస్తూ పేదవర్గాలకు మద్దతుగా నిలిచినట్టు ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. ముఖ్యమంత్రి నూతన సంవత్సర తొలి సంతకంతో ప్రజలకు మరోసారి సంక్షేమ ప్రభుత్వం భావాన్ని పునరుద్ఘాటించారు. సీఎంఆర్ఎఫ్ కింద గత ఏడాది నుంచే పేదలకు తక్షణ పరిష్కారాలు అందించడంలో ప్రభుత్వం చురుకుగా పనిచేస్తోందనీ ముఖ్యమంత్రి కార్యాలయం వివరించింది. ప్రతీ దరఖాస్తును పరిశీలించి ప్రాధాన్యతా ప్రమాణాలతో వెంటనే నిధులు విడుదల చేయడం ముఖ్యమంత్రి కార్యాలయం పని తీరు అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. 2025 నూతన సంవత్సరంలో ప్రభుత్వం ప్రజల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. సీఎంఆర్ఎఫ్, ఇతర అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పేదవర్గాల జీవితాలను మెరుగుపర్చడమే ప్రభుత్వ ధ్యేయం అని,ఈ చర్యలతో రాష్ట్రంలో సంక్షేమానికి, సేవలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో మెరుగైన మార్గదర్శకత్వం చూపించారని కూటమి నేతలు ప్రశంసిస్తూ ఉన్నారు.

## తిరుమలలో భక్తుల సొత్తు స్వాహా

**దొరికిన వస్తువులను పప్పుబెల్లాల్లా పంచిన వైనం**

**వైకాపా హయాంలో కమాండ్ కంట్రోల్ అధికారి నిర్వాకం**

**సొత్తు ఎవరైనా కాజేస్తే నేరం. దొంగల నుంచి పట్టుకున్న సొత్తుతోపాటు భక్తులు మరిచిపోయిన వస్తువులు తిరిగి అప్పగించాల్సిన అధికారులే వాటిని వాడుకుంటే ఏమనాలి? వైకాపా హయాంలో ఇలాగే ఓ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు.**

**తిరుపతి :** సొత్తు ఎవరైనా కాజేస్తే నేరం. దొంగల నుంచి పట్టుకున్న సొత్తుతోపాటు భక్తులు మరిచిపోయిన వస్తువులు తిరిగి అప్పగించాల్సిన అధికారులే వాటిని వాడుకుంటే ఏమనాలి? వైకాపా హయాంలో ఇలాగే ఓ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. తిరుమలలో దొరికిన వస్తువులను రికార్డుల్లో నమోదు చేయకుండా ఆయన స్వాహా చేసినట్టు విజిలెన్స్ విచారణలో వెలుగుచూసినా కప్పిపుచ్చి సొంత శాఖకు పంపారు. తిరుమలలో కమాండ్ కంట్రోల్ విభాగం అత్యంత కీలకమైనది. శ్రీవారి భక్తులు అనేకమంది తమ వస్తువులు, ఆభరణాలు, నగదును పలు ప్రాంతాల్లో మరిచిపోతుంటారు. ఇందులో కొన్నింటిని దొంగలు కాజేస్తుంటారు. మరికొన్నింటిని సీసీ టీవీ ఫుటేజీలలో అధికారులు గుర్తించి కమాండ్ కంట్రోల్ కేంద్రానికి చేర్చి రికార్డుల్లో నమోదు చేస్తుంటారు. భక్తులు ఎవరైనా ఫిర్యాదునిస్తే విచారించి వస్తువులను తిరిగి ఇస్తుంటారు. వైకాపా హయాంలో 2023లో కమాండ్ కంట్రోల్‌లో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ (వీఐ)గా ఉన్న శివశంకర్ భారీగా అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. దీనిపై అప్పట్లోనే విజిలెన్స్ భద్రతాధికారి పద్మనాభన్ నివేదిక ఇచ్చారు. 'వీఐ శివశంకర్ రికార్డులు సరిగా నిర్వహించలేదు. భక్తులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు, బ్లూటూత్‌లను శివశంకర్ సూచనల మేరకు సిబ్బంది వాడుకున్నారు' అని నివేదికలో పొందుపరిచారు. పలు సందర్భాల్లో దొరికిన బంగారు, వెండి ఆభరణాలను శ్రీవారి హుండీలో డిపాజిట్ చేసి సీసీ టీవీలో రికార్డు చేయించేవారు. మరికొన్నింటిని హుండీలో డిపాజిట్ చేసినట్లు చెబుతున్నా సీసీ టీవీలో రికార్డు చేయలేదని గుర్తించారు. నిబంధనలు అతిక్రమిస్తున్న సిబ్బందిపై చర్యలను మర్చిపోయి, పైగా వారిని ప్రోత్సహించి తన హోదాను వీఐ శివశంకర్ దుర్వినియోగం చేశారని,దొరికిన సొమ్మును కార్యాలయ అవసరాలకు వాడారని నివేదికలో స్పష్టం చేశారు. **సిబ్బంది ఏం చెప్పారంటే?...**విచారణ అధికారులకు సిబ్బంది పలు విస్తుగొలిపే అంశాలను వెల్లడించారు. నిందితులు, దొంగల నుంచి స్వాధీనం చేసుకున్న నగదును వీఐ శివశంకర్ ఆదేశాల మేరకు కార్యాలయంలో ఆహారం, టీ ఇతర అవసరాలకు ఖర్చు చేశారని సెక్టార్4లో పని చేస్తున్న శంకరయ్య తెలిపారు. లడ్డూ ప్రసాదాలు, టికెట్ల కోసమూ ఈ డబ్బులను వాడుకున్నారని వివరించారు. దొంగలనుంచి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలను రిజిస్టర్‌లో నమోదు చేయకుండా కొందరు సిబ్బంది వాడుకున్నారని 13 ఏళ్లుగా పలు సెక్టార్లలో పనిచేస్తున్న నాగరాజు.. విచారణ అధికారులకు వివరించారు. బంగారం, వెండి ఆభరణాలను హుండీలో వేసేవాళ్లని తెలిపారు. తనకు దొరికిన ఒక ఐఫోన్‌ను వీఐ శివశంకర్‌కు అప్పగించగా, దాన్ని ఆయన పక్కనే ఉండే రమేష్‌బాబుకు ఇచ్చారని నాగరాజు తెలిపారు. భక్తులు కోల్పోయినవాటి వివరాలను అసలు రిజిస్టర్‌లో నమోదు చేసేవారు కాదని సీసీ టీవీ ఆపరేటర్‌గా సి-షిఫ్ట్‌లో పని చేసిన రమేష్‌బాబు తెలిపారు.

## టాలెంట్ ఎవడి అబ్బా సొత్తు కాదు..

**బియ్యం గింజ సైజులో 2025 లోగో.. చూస్తే వావ్ అనాల్సిందే..**

మనం ఎప్పుడైన మనకు ఇష్టమైన వృత్తిలో కొనసాగాలి. లేదంటే మనం చేసే పనిని ఇష్టపడాలి. అప్పుడే మనం చేసే పనిలో క్రియేటివిటీ పెరుగుతుంది. తద్వారా అద్భుతాలను



సృష్టించగలుగుతాం. అదే విషయాన్ని నిరూపించాడు శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ పట్టణంకి చెందిన ప్రముఖ స్వర్ణకారుడు కొత్తపల్లి రమేష్.. చిన్నతనం నుండే వంశపారపర్యంగా తమ పూర్వీకుల నుండి వచ్చిన కులవృత్తిని ఎంచుకున్నాడు రమేష్.. స్వర్ణకారుడిగా రాణిస్తూ వచ్చాడు. వృత్తి పట్ల అంకితభావం, ఆసక్తి పెంచుకోవటంతో ఇతని వృత్తి, ప్రవృత్తి ఒక్కటే అయ్యింది. వృత్తిలో క్రియేటివిటీ అందిపుచ్చుకున్నాడు. దీంతో స్వర్ణకారుడిగా వృత్తిని ప్రారంభించిన రమేష్ సూక్ష్మ శిల్పిగాను పేరు తెచ్చుకున్నాడు. తన చేతి నుండి అద్భుత కళాఖండాలను రూపొందిస్తున్నాడు. తాజాగా బియ్యం గింజంత సైజులో వెల్కమ్ 2025 అంటూ లోగో రూపొందించాడు. ఈ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ 2025 బంగారపు లోగోను తయారు చేసి శుభాకాంక్షలు తెలియజేశాడు. ఈ లోగో తయారు చేయడానికి సుమారు ఐదు గంటల సమయం పట్టినట్లుగా తెలియజేశారు. పలుచటి బంగారపు రేకు పైన కేవలం 0.30 మిల్లీ గ్రాముల బంగారాన్ని ఉపయోగించి తయారు చేసినట్లు రమేష్ తెలిపారు. దీని ఎత్తు కేవలం అర సెంటి మీటరు కాగా వెడల్పు అర సెంటీమీటర్‌గా తెలియజేశారు. రమేష్ క్రియేటివిటిని చూసినవారంతా ఫిదా అవుతున్నారు. ఆయన వృత్తి నైపుణ్యానికి అభినందిస్తున్నారు. కొత్తపల్లి రమేష్ ఆచారి గతంలోను పలు సూక్ష్మ కళా రూపాలను రూపొందించి అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే అతను స్వర్ణరత్న, బ్రహ్మర్షి వంటి బిరుదులను పొందాడు.

### రూ.2,323 కోట్లతో రాజధానిలో

## పనుల జాతర

**(మొదటిపేజి తరువాయి)** విద్యుత్తు తీగల కోసం డక్టల నిర్మాణ పనులు చేపడతారు. ఇందుకు రూ.588.04 కోట్లతో టెండర్లు పిలిచారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అఖిల భారత సర్వీసు అధికారుల నివాస సముదాయాలకు సంబంధించిన 18 టవర్లలో రూ.434.32 కోట్లతో విద్యుత్తు, ప్లంబింగ్, శానిటరీ వస్తువుల ఏర్పాటు, సెక్యూరిటీ, అగ్నిమాపక వ్యవస్థ ఏర్పాటు తదితర పనులు చేపట్టనున్నారు. నీరుకొండ రిజర్వాయర్ వద్ద మిగిలిపోయిన వరద నియంత్రణ పనులను రూ.470.75 కోట్లతో చేపట్టనున్నారు. బిడ్ల దాఖలుకు 22 వరకు గడువు ఇచ్చారు. రాజధానిలో మిగిలిన రోడ్లు, వర్షపు నీటి మళ్లింపు డ్రెయిన్లు, పాదచారుల బాటలు, సైకిల్ ట్రాక్‌లు, పచ్చదనం అభివృద్ధి, వీధి దీపాలు తదితర పనులకు రూ.381.82 కోట్లతో టెండర్లు పిలిచారు. వీటికి ఈ నెల 23 వరకు గడువు ఇచ్చారు.

### ఏకంగా 16మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల సస్పెన్షన్.. కాదు.. కాదు..

# సర్వీస్ నుంచి తొలగింపు..

# షాకిచ్చిన సర్కార్..!

**ఉపాధ్యాయుల తీరుతో ఇటీవల విద్యా శాఖకే మాయని మచ్చలు**

**ఏకంగా సర్వీస్ నుంచి రిమూవ్ అయ్యారు**

**ఈ పెద్ద ఎత్తున టీచర్లను తొలగించడం తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారింది**

**కొందరు ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు..**


**ఉపాధ్యాయులు పాఠశాలలకు రాకుండానే రాజభోగాలు అనుభవిస్తున్నారు**

**విచారణ జరిపిన రాష్ట్ర విద్యాశాఖ చర్యలు చేపట్టింది**

**సమాధానం ఇవ్వాలంటూ ఐదు దఫాలుగా వీరికి నోటీసులు ఇచ్చినా స్పందించలేదు**

**గైర్హాజరుపై సదరు ఉపాధ్యాయులు ఎలాంటి సమాధానం కూడా ఇవ్వలేదు**

సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయుల తీరుతో ఇటీవల విద్యా శాఖకే మాయని మచ్చలు ఏర్పడుతున్నాయి. ఇక్కడ ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 16 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సస్పెన్షన్ కాదు.. ఏకంగా సర్వీస్ నుంచి రిమూవ్ అయ్యారు. ఈ పెద్ద ఎత్తున టీచర్లను తొలగించడం తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఈ ఉపాధ్యాయులను సర్వీస్ నుంచి ఎందుకు తొలగించారో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..! ఉపాధ్యాయులు




అంటేనే సమాజంలో నానాటికి ప్రతిష్ట పాలవుతున్నారు. రోజు బడికి వెళ్లి పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయులు.. అడ్డదారులు తొక్కుతున్నారు. కొందరు ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కొందరు ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు.. 16 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలలకు రాకుండానే రాజభోగాలు అనుభవిస్తున్నారు. దీంతో విచారణ జరిపిన రాష్ట్ర విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం. ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె. ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మి, కిరణ్ కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. దీనిపై సమాధానం ఇవ్వాలంటూ ఐదు దఫాలుగా వీరికి నోటీసులు ఇచ్చినా స్పందించలేదు. గైర్హాజరుపై సదరు ఉపాధ్యాయులు ఎలాంటి సమాధానం కూడా ఇవ్వలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి.. 16 మంది ఉపాధ్యాయులను సర్వీస్ నుంచి తొలగించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ దీర్ఘకాలికంగా గైరాజరైన 16 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు.

## కక్ష సాధింపు నా లక్ష్యం కాదు

**(మొదటిపేజి తరువాయి)** చేసేవాడినన్నారు. రాజకీయ కక్షసాధింపు తన పద్ధతి కాదని, విశ్వసనీయతకు ప్రాణమిస్తానని, వైకాపా నాయకులకూ తమకూ ఉన్న తేడా అదేనని ఆయన తెలిపారు. బుధవారం తెదేపా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. సెకితో ఒప్పందం రద్దు చేస్తారా? జగన్‌పై విచారణకు ఆదేశిస్తారా? అన్న ప్రశ్నకు... "ఒప్పందం రద్దు చేస్తే జరిమానా కట్టాలి. ఈ దశలో చర్యలు తీసుకోలేం" అని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం భూవివాదాల తేనెతుట్టెను కదిపిందని, వాటిని ఒక్కొక్కటిగా చక్కదిద్దుకుంటూ వస్తున్నామని తెలిపారు. భూముల సర్వేలో అప్పుడు జరిగిన తప్పులు సరిదిద్ది, అందరికీ ఆమోదయోగ్యంగా పరిష్కరిస్తామని తెలిపారు. విశాఖ జిల్లాలోని సింహాచలం పంచగ్రామాల సమస్య పరిష్కారానికి తదుపరి కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

**బీసీలకు సముచిత ప్రాధాన్యమిచ్చింది తెదేపానే...** కేంద్రమంత్రి, అసెంబ్లీ స్పీకర్, తెదేపా రాష్ట్ర అధ్యక్ష పదవుల్ని, సీఎస్, డీజీపీ లాంటి కీలక పోస్టుల్ని బీసీలకు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని చంద్రబాబు తెలిపారు. జగన్ ప్రభుత్వం ఒక సామాజికవర్గానికే కీలకమైన పోస్టులన్నీ కట్టబెట్టిందన్నారు. "ఒక్క బీసీలనే కాదు, సమాజంలోని అన్ని వర్గాలకూ సముచిత ప్రాధాన్యమిచ్చేలా 'సోషల్ ఇంజినీరింగ్'కి కట్టుబడిన పార్టీ తెదేపా. గీతకార్మికులకు 340 మద్యం షాపులు కేటాయించాం. ఎస్సీ వర్గీకరణ చేసింది తెదేపా ప్రభుత్వమే. ఇప్పుడు కోర్టు తీర్పుతో మళ్లీ ఏకసభ్య కమిషన్‌ను నియమించాం. కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

**అందరూ ఛైర్మన్ పదవే కావాలంటే ఎలా?..** పార్టీ కోసం కష్టపడిన వారందరికీ పదవుల కేటాయింపులో సముచిత ప్రాధాన్యమిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "ఇటీవలే సాగునీటి సంఘాల పదవులు భర్తీచేశాం. ఇంకా పలు కార్పొరేషన్లు, స్థానిక సంస్థలు, సహకార సంఘాలు, ట్రస్టుబోర్డుల పదవులున్నాయి. ప్రతి ఒక్కరూ ఛైర్మన్ పోస్టే కావాలంటే ఎలా? ఈసారి ప్రతి ఒక్కరికీ రేటింగ్ ఇచ్చి, పనితీరు ఆధారంగానే పదవులు ఇస్తున్నాను" అని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వాల సంఖ్య 94 లక్షలకు చేరిందని, త్వరలోనే కోటి దాటుతుందని తెలిపారు.

**పింఛను గురించి క్షణాల్లో తెలుసుకుంటున్నాం...** "కో-ఆర్డినేటర్లు లబ్ధిదారుల ఇంటికెళ్లే పింఛన్లు ఇస్తున్నారో లేదో తెలుసుకునేందుకు జియోట్యాగింగ్ చేశాం. 92.53%... ఇంటి నుంచి 300 మీటర్లలోపే పింఛన్లు ఇచ్చారు. 7.46% 300 మీటర్లకు వెలుపల అందజేశారు. అలాంటివారిని హెచ్చరిస్తూ వెంటనే మెసేజ్‌లు పంపే వ్యవస్థను తీసుకొస్తాం" అని తెలిపారు. రైతులకు ధాన్యం సేకరణ డబ్బు 48 గంటల్లోగా ఇచ్చిందీ లేనిదీ ఐవీఆర్ఎస్ ద్వారా తెలుసుకుంటున్నామన్నారు.

**తప్పు చేసిన వారిని వదిలిపెట్టం...** రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడబోమని, అదే సమయంలో తప్పు చేసినవారిని వదిలిపెట్టబోమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. పనితీరు సరిగ్గా లేదని ఆరోపణలు ఎదుర్కొంటున్న తమ ఎమ్మెల్యేల్ని పిలిచి కౌన్సెలింగ్ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అనేక తప్పులు చేసి, తీవ్రమైన అభియోగాలు ఎదుర్కొంటున్నవారిని పోలీసులు సకాలంలో అరెస్ట్ చేయకుండా, వారు బెయిల్ తెచ్చుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్టుగా ఉందని ప్రస్తావించగా... "ప్రతి కేసూ సమీక్షిస్తాం. పోలీసులు స్పందించకపోతే చర్యలు తీసుకుంటాం. ఒకటి రెండు వైఫల్యాలున్నాయి. కరెక్ట్ చేస్తాం" అని తెలిపారు.

**అంతర్జాతీయ విమాన సర్వీసులకు చర్యలు..** "2014-19 మధ్య విశాఖ, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాల్ని అంతర్జాతీయ స్థాయికి తెచ్చాం. గత ఐదేళ్లలో అది రివర్సైంది. తిరుపతి, విజయవాడ నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటాం" అని సీఎం తెలిపారు.

**రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోవాలంటే కష్టం...** జగన్ ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసం నుంచి తేరుకునేందుకు, రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు కొంత సమయం పడుతుందని చంద్రబాబు తెలిపారు. ప్రజల ఆకాంక్షల్ని, అభివృద్ధి, సంక్షేమాల్ని సమతుల్యం చేసుకుంటూ ప్రాధాన్యక్రమంలో పనులు చేపడుతున్నామన్నారు. అన్నీ రాత్రికి రాత్రే జరిగిపోవాలంటే కష్టమని వ్యాఖ్యానించారు. "ప్రజల్లో, ఉద్యోగుల్లో ఆకాంక్షలు ఎక్కువగా ఉన్నాయి. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మిగతా ఆకాంక్షల్ని దశలవారీగా నెరవేరుస్తాం. ఇప్పటికే మూడు, నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేశాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు పెట్టుబడి సాయం వంటివి... ఒక్కొక్కటీ చేసుకుంటూ వెళతాం. మా ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలిగాం" అని పేర్కొన్నారు. "2019 ఎన్నికలకు ముందు సీపీఎస్ రద్దు, మద్యపాన నిషేధం, 18 ఏళ్లు దాటిన వారందరికీ నెలకు రూ.3వేల వంటి హామీలిచ్చిన జగన్... అధికారంలోకి వచ్చాక మొండిచెయ్యి చూపించారు. ఇసుక మొత్తం దోచేశారు" అని చంద్రబాబు మండిపడ్డారు.

### గేటెడ్ కమ్యూనిటీల్లో ఏం చేయొచ్చు..

## ఏం చేయకూడదు?

**నిర్వహణ నిమిత్తం అసోసియేషన్లకు మార్గదర్శకాలు జారీ చేయండి**

**అక్రమ కార్యకలాపాల నియంత్రణకు ఇవి అవసరం**

**నగర పోలీసు కమిషనర్‌కు హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్:** గేటెడ్ కమ్యూనిటీ జీవన శైలి పెరుగుతున్న నేపథ్యంలో అక్కడ జరిగే అసాంఘిక, చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణకు చర్యలు చేపట్టే అధికారం సిటీ పోలీసు చట్టం కింద పోలీసులకు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. అక్రమ కార్యకలాపాల నియంత్రణ నిమిత్తం గేటెడ్ కమ్యూనిటీల్లో ఏం చేయాలి... ఏం చేయకూడదు అన్నదానిపై తగిన సలహాలు, మార్గదర్శకాలను రూపొందించి గేటెడ్ కమ్యూనిటీ, ఫ్లాట్ ఓనర్ల అసోసియేషన్‌లకు జారీ చేయాలని నగర పోలీసు కమిషనర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మార్గదర్శకాలతోపాటు అనుసరించాల్సిన చట్ట నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులను కూడా అందజేయాలని పేర్కొంది. కమ్యూనిటీల నుంచి న్యూసెన్స్, నేరాలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు అందితే చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లు, టాస్క్‌ఫోర్సు, టీజీఎన్‌సీబీలకు కూడా పోలీసు కమిషనర్ తగిన ఆదేశాలు జారీ చేయాలని పేర్కొంది. కమ్యూనిటీల్లో ఫిర్యాదుల స్వీకరణకు ఆయా ఠాణాల పరిధిలో సాధ్యమైతే 'యాప్'ను రూపొందించే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించింది. యాప్‌ల ద్వారా ఫిర్యాదు చేసేవారి వివరాలను గోప్యంగా ఉంచాలని సూచించింది. హైదరాబాద్ కేపీహెచ్‌బీలోని ఇందూ ఫార్చ్యూన్ ఫీల్డ్స్ విల్లాల కమ్యూనిటీలో అక్రమంగా పేకాట, మద్యపానం, మత్తు పదార్థాల వినియోగం, లైంగిక చర్యలపై ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ అక్కడ నివాసం ఉంటున్న సీహెచ్.హరిగోవింద ఖొరానారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారణ సందర్భంగా పోలీసులు వెళ్లి ఏమీ జరగలేదని తేల్చి చెప్పారు.. కమ్యూనిటీలో సెక్యూరిటీ సిబ్బంది పోలీసుల రాకపై ముందస్తు సమాచారం ఇస్తుండటంతో ఆధారాలు మాయం చేస్తున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. మరోసారి ఇందూలోని క్లబ్‌లో 15 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నందువల్ల కమ్యూనిటీలో ఏమీ జరగలేదనడానికి వీల్లేదంటూ దీనిపై విచారించిన జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందూ ఫార్చ్యూన్ ఫీల్డ్ విల్లాలతోపాటు నగరంలో ఉన్న గేటెడ్ కమ్యూనిటీల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కీలక ఆదేశాలు జారీ చేశారు. కమ్యూనిటీ, ఫ్లాట్స్‌లో పబ్లిక్ న్యూసెన్స్, గేమింగ్, అనధికారికంగా మద్యం తాగడం వంటి నేరపూరిత సమస్యలుంటే ఇవి తెలంగాణ సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం, సహకార సంఘాల చట్టం కింద పరిష్కారం కాలేనివని పేర్కొన్నారు. పార్కింగ్, పెంపుడు కుక్కలు, నిర్వహణ ఛార్జీలు చెల్లించకపోవడం, పార్టీల నిర్వహణ, డీజేలు పెట్టుకోవడం, క్లబ్ హౌస్ దుర్వినియోగం వంటి అంశాల్లో పొరుగువారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పలు పిటిషన్‌లు దాఖలవుతున్నాయని తన దృష్టికి వచ్చాయన్నారు. 376 విల్లాలు ఉన్న ఇందూ ఫార్చ్యూన్ వంటి కమ్యూనిటీలో రోజువారీ కార్యక్రమాలను నియంత్రించడం అసోసియేషన్‌కు కష్టమేనన్నారు. సిటీ పోలీసు చట్టంలోని సెక్షన్ 22, ఇతర నిబంధనల కింద అధికారాలు ఉన్న నేపథ్యంలో మార్గదర్శకాలు రూపొందించి గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్‌లకు పంపాలని నగర పోలీసు కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఇందూ ఫార్చ్యూన్ ఫీల్డ్స్ విల్లా కమ్యూనిటీలో ఎగ్జిక్యూటివ్ కమిటీలో లేనివారితో ముగ్గురు సభ్యుల సబ్‌కమిటీని ఏర్పాటుచేయాలని ఓనర్స్ అసోసియేషన్‌ను ఆదేశించారు. ఈ సబ్‌కమిటీ క్లబ్‌హౌస్‌తోపాటు ఇతర బహిరంగ ప్రదేశాలపై నిఘా ఉంచాలని సూచించారు. ఏవైనా ఫిర్యాదులు అందితే తక్షణం ఎగ్జిక్యూటివ్ కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని, అదేవిధంగా చట్టవిరుద్ధ అంశాలను గుర్తిస్తే పోలీసులకు సబ్‌కమిటీ ఫిర్యాదు చేయాలన్నారు. క్లబ్ హౌస్ వినియోగంలో చేయాల్సినవి, చేయకూడనివాటిపై సూచనలు రూపొందించి సభ్యులకు, నివాసితులకు అసోసియేషన్ సమాచారం ఇవ్వాలని ఆదేశిస్తూ పిటిషన్‌పై విచారణను ముగించారు. మెరుగైన సౌకర్యాలతో గౌరవప్రదమైన, ప్రశాంత జీవనం గడపవచ్చని ఎక్కువ మంది గేటెడ్ కమ్యూనిటీలను ఎంచుకుంటున్నారు. ప్రస్తుతం అవి తెలంగాణ అపార్ట్‌మెంట్ చట్టం నిబంధనల కింద నడుస్తున్నాయి. అలాంటి కమ్యూనిటీలలో అంతర్గత విభేదాలు, అక్రమ కార్యకలాపాలను నియంత్రించే వారు లేకుండా పోయారు. అక్కడి నివాసితుల్లో ఎక్కువ మంది ధనిక వర్గానికి చెందినవారు కావడంతో అధికారులు, పోలీసులపై వారి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి ప్రాంతాల్లో ఎవరైనా ఒంటరిగా.. శక్తిమంతమైన మెజారిటీ సభ్యులను ఎదుర్కోవడం కష్టమే. గేటెడ్ కమ్యూనిటీల అంతర్గత నిర్వహణ కోసం ప్రభుత్వం నిర్దిష్ట మార్గదర్శకాలు రూపొందించాల్సిన సమయం ఇదే.


## సూర్య వెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన
# డెంటల్ డాక్టర్ సాయి ప్రతాప్ యాదవ్



**పులివెందుల జనవరి01 సూర్య న్యూస్:** పులివెందుల పట్టణంలోని ప్రసిద్ధి కాంచిన సాయి డెంటల్ హాస్పిటల్, యజమాని, మరియు ప్రముఖ దంత వైద్యుడు సాయి ప్రతాప్ యాదవ్ చేతుల మీదగా సూర్య వెలుగు జాతీయ దినపత్రిక 2025, నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ సాయి ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ నిజాయితీకి నిలువెత్తు రూపమైన సూర్య వెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించడం, చాలా సంతోషంగా ఉందని, అలాగే సూర్య వెలుగు యాజమాన్యానికి, మరియు, పత్రికా సిబ్బందికి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన
# ఇనగండ్ల గ్రామ నాయకులు

**సి.బెళగల్ జనవరి 01 సూర్య న్యూస్** మండలంలోని ఇనగండ్ల గ్రామంలోని ఎంపిటిసి సభ్యులు తిమ్మలమ్మ గారి తనయుడు మండల రామచంద్ర నాయుడు మరియు కార్యకర్తలు కలిసి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని తన స్వగృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గం ప్రజలు నాపై చూపుతున్న ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తన సంతోషాన్ని తనను కలవడానికి వచ్చిన కార్యకర్తలతో సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు రామచంద్ర నాయుడు, మురళి నాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్లు ఎస్. రాఘవేంద్ర, జి.మాణిక్యం, ఫీల్డ్ అసిస్టెంట్ అబ్బల తిప్పన్న మొదలగువారు పాల్గొన్నారు.



## సూర్య వెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన
# ఎంపీడీవో, లింగాల మండలం ఎంపీపీ




**లింగాల జనవరి01 సూర్య న్యూస్:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, నీతి నిజాయితీ నిలువెత్తు నిదర్శనమైన, నిజాన్ని నిక్కొచ్చుగా, రాస్తే పత్రిక సూర్య వెలుగు జాతీయ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను లింగాల మండల ంలోని ఎంపీడీవో, శ్రీనువాసు రెడ్డి, మండల ఎంపీపీ, రమాదేవి చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది.

## నూతన సంవత్సర సందర్భంగా
# కిక్కిరిసిన ఆలయాలు

**హిందూపురం జనవరి 01 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని శివాలయాలు, పేట వెంకటరమణ స్వామి ఆలయం,కిరికెర శివాలయంలో పరిసర ప్రాంతాల్లోని ఆలయాలలో







భక్తులు విరువిగా పాల్గొన్నారు. అదేవి ధంగా నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి ఆలయంలో నూతన సంవత్సర సందర్భం గా జనంతో ఆలయాలు కిక్కిరిసి పోయాయి. బుధవారం ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరిం చుకొని ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు విచ్చేసి లేపాక్షి దుర్గ పాపనానేశ్వర రఘునాథ ఆలయాన్ని,నంది విగ్రహాన్ని, జటాయుతిన్ పార్క్ ను సందర్శించారు, అనంతరం ఆలయానికి విచ్చేసి నాట్యమండపం, ఏడు శిరస్సులు నాగేంద్రుడు, దుర్గా, వీరభద్రస్వామి వారిని దర్శించుకున్నారు. నూతన సంవత్సరము సందర్భంగా విరివిగా భక్తులు పాల్గొనడంతో ఆలయ చైర్మన్ మిత్రమండలి, వాలంటీర్ల ఆధ్వర్యంలో భక్తులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు, భక్తులు ఆలయాన్ని తిలకించిన అనంతరం భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ చైర్మన్ రమనందన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సచివాలయ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన
# ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల జనవరి 01 సూర్య న్యూస్** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పట్టపద్రుల ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ ఆవిష్కరించారు, నూతన సంవత్సరంలో సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందు అడుగులు వేస్తుందని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు

**పామిడి జనవరి 01 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిమల చెన్నకేశవరెడ్డి జన్మదినం సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి ఎద్దులపల్లి రోడ్డు సమీపాన ఎరువుల దుకాణం నందు జననేతకు అభిమానులు జన్మదినం సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి గజమాలతో సత్కరించడమే గాక పండుగ వాతావరణం లో జరుపుకున్నారు అనంతరం చెన్నకేశవరెడ్డి అభిమానులు మాట్లాడుతూ చెన్నకేశవరెడ్డి అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసం పనిచేసే నాయకుడు బంధువుల కంటే స్నేహితుల కంటే ఎక్కడైనా ఆపద ఉంటే నేను మీ ముందు ఉంటానని ధైర్యంగా నిలబడే నాయకుడు ఎవరైనా ఉన్నారంటే కేవలం చెన్నకేశవరెడ్డి మాత్రమేనని అభిమానులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగూర్ ఈశ్వర్ రెడ్డి,






నాగ శివ, కాసిం, మధుసూదన్ రెడ్డి, రామచంద్ర,గొర్ల సుంకన్న, మహేశ్వర్ రెడ్డి, బాబావాలి, ఎర్ర గౌస్ పీరా,నగేష్ యాదవ్ ,ధనుంజయ రెడ్డి ,సాకే ఓబ్లేష్ సురేంద్ర పుల్లయ్య సుధాకర్, తుల్లా భాయ్ రజాక్ నాలుగో వార్డ్ ఓబులేష్,, ఉమేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి 12 కుటుంబాలు
# జనసేన పార్టీలో చేరిక

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 01 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను స్వగృహం నందు నూతన సంవత్సరం సందర్భంగా నందిగామ మండలం లింగాల పాడుకు చెందిన మందలపు పేద్దనరసింహారావు, బండి పుల్లయ్య, మందలపు చిన నరసింహారావు, బండి వెంకట రావు, మందలపు వెంకయ్య, ముత్యం వెంకటేశ్వరరావు, ఆవుల లక్ష్మయ్య, ఆవుల రాముడు, కనిశెట్టి నాగశేషు, ముత్యం గోపి , బండి కృష్ణమోహన్, ముత్యం తిరిష్(కిట్టయ్య) వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీడి నందిగామ జనసేన సమన్వయకర్త తంబాలపల్లి రమాదేవి మరియు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సమక్షంలో జనసేన పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఉదయభాను జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.



## సూర్య వెలుగు క్యాలెండర్ ను అవిష్కరించిన
# 19వార్డు ఇంచార్జ్ కోడూరు జగదీష్

**నంద్యాల జనవరి 01 సూర్య న్యూస్** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న సూర్య వెలుగు 2025 నూతన క్యాలెండర్ ను నంద్యాల పట్టణంలో 19వ వార్డులో కోడూరు జగదీష్ అవిష్కరించారు. బుధవా రం నంద్యాల స్టార్ రిపో ర్టర్ పవన్, టౌన్ రిపోర్టర్ పవన్ యాదవ్ ఆధ్వర్యం లో సూర్య వెలుగు క్యాలెండర్ ను కోడూరు జగదీష్ అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు సూర్య వెలుగు క్యాలెండర్ అద్భుతంగా ఉందని టిడిపి నాయకులు కితాబు ఇచ్చారు,19 వార్డు ఇంచార్జ్ కోడూరు జగదీష్,మాట్లాడుతూ ప్రజ లకు,ప్రభుత్వాలకు వారధిగా పత్రికలు నిలుస్తాయని, ఈ క్రమంలో సూర్య వెలుగు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ శుభ పరిణామం అన్నారు. ఈ పత్రిక దిన దినాభివృద్ధి చెందాలని ఆయన అకాంక్షించారు. అంతే కాకుండా పత్రిక రంగంలో నూతన ఒరవడిని సృష్టించి ప్రజలకు మేలు చేయాలన్నారు. జాతీయ దినపత్రిక సూర్య వెలుగు యాజమాన్యానికి, నంద్యాల జిల్లా రిపోర్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవిష్కరణ కార్యక్రమంలో స్టాఫ్ రిపోర్టర్ టౌన్ రిపోర్టర్ లు పవన్ కుమార్ ,పవన్ యాదవ్ ,బిజెపి నాగభూషణం, మాజీ సర్పంచ్ భాస్కర్, జనసేన శ్రీలం శ్రీకాంత్, విద్యా కమిటీ చైర్మన్ నాగార్జున, 19 వార్డ్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న
# జనసేన మండల కన్వీనర్ సునీల్ కుమార్





**యాడికి జనవరి 01 సూర్య న్యూస్** మండలంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య న్యూ ఇయర్ వేడుకలను జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్ ఉపాధ్యక్షుడు జాకీర్ హ్యాపీ న్యూ ఇయర్ ఘనంగా జరుపుకున్నారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు మధు ఆచారి పెనుగొండ నాగభూషణం వేల్పుల మల్లికార్జున సోమ రాజేష్ వేల్పుల నాగరాజు దాసరి అరవింద్ పెనుగొండ కిరణ్ సుధాకర్ నాగార్జున కృష్ణ తదితరుల తరపున మండల ప్రజలకు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు రైతులు కార్మికులు మరియు అన్ని వర్గాల వారికి మంచి జరగాలని కోరుకున్నారు.

## నూతన సంవత్సరం అందరి ఇళ్లల్లో...
# సుఖసంతోషాలను తీసుకొని రావాలి

**- ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్**

**కర్నూలు బ్యూరో జనవరి 01 సూర్య న్యూస్:** ఈ నూతన సంవత్సరం అందరి ఇళ్లల్లో సుఖసంతోషాలను తీసుకుని రావాలని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వీర భద్ర గౌడ్ ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవా రం ఆలూరు లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి వచ్చిన నాయ కులు కార్యకర్తలతో హాయ్ అన్న నూతన సంవత్సర వేడుకలను కార్యకర్తలు నడుమ కేకును కట్ చేసి అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయనకు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండల ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అందరూ సుఖ సంతోషాలతో విలసిల్లాలని, కొత్త సంవత్సరంలో రాష్ట్రంలోని ప్రజలకు ప్రకృతి మరియు ఆ భగవంతుడు అండగా ఉండి రైతులకు వారు వేసిన పంటలలో లాభసాటి దిగుబడులు వచ్చి అందరికీ ఆశాజనకమైన రైతు గిట్టుబాటు ధరలు కలిగి అందరూ సంతోషాలతో ఉండాలని, రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు నడవాలని ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన భగవంతున్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు.





# వెలుగు వివోపై అవినీతి ఆరోపణలు

### విచారణ చేపట్టిన అధికారులు...ఏమి తేల్చకుండా నే వెను తిరిగి వెళ్ళి పోయిన విచారణ అధికారి

### అయోమయంలో వెలుగు మహిళా పొదుపు సంఘాల సభ్యులు

**మహబూబాబాద్ జనవరి01సూర్య న్యూస్:** మండలంలోని వెలుగు స్త్రీ నిధి మహిళల సాధికారిక కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పొదుపు సంఘాలు నడిపించేది వివో లె, ఇష్టారాజ్యంగా అధికారుల అండతో,మహిళా పొదుపు సంఘాల నుండి నెల నెల వారు తీసుకున్న అప్పులు మీటింగ్ లంటూ వారి వద్ద ఇష్టారాజ్యంగా నెల నెల డబ్బులు వసూలు చేస్తూ,బ్యాంకులో కట్టవలసింది. మరికొన్ని డబ్బులను అదనంగా సభ్యులు నుండి డబ్బులు ,వసూళ్లకు పాల్పడుతూ ,వివోలు వారి జేబులో వేసుకుంటున్నట్లు. మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళితే బాలాజీ పేట గ్రామంలో వివో గా పనిచేస్తున్న ఆకుల వసంత పై మహిళా సంఘాలు తమ వద్ద నుండి అధిక రూపాయలను వసూలు చేస్తూ వారిపైనే అనుచితంగా ప్రవర్తిస్తున్నట్లు,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు గత పక్షం రోజుల క్రితం పొదుపు సంఘాల వారు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదునందుకున్న కలెక్టర్ జిల్లా డిఆర్ డిఏ పీడి అధికారులకు విచారణ కు ఆదేశం ఇచ్చినట్లు సమాచారం. మంగళవారం బాలాజీ పేట గ్రామంలో స్త్రీ నిధి, వెలుగు బ్యాంకు లింకేజి డబ్బులు,మహిళా సంఘాల నుండి వసూలు చేస్తున్న ఆర్థిక లావాదేవీలపై విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి విచారణ జిల్లా అధికారి జయశ్రీ గ్రామంలోని మహిళా సంఘాల గ్రూపు లీడర్లను,సభ్యులను పిలిచి విచారణ చేపట్టగా వాటిలో స్త్రీ నిధి రుణాలు,వెలుగు రుణాలు అధికంగా వసూలు చేసినట్లు మహిళా సంఘాలు ఆరోపించాయి. శ్రీ నిధి లోన్ల పేరిట మహిళా సభ్యురాలు ఇన్సూరెన్స్ ల పేరుతో బ్యాంకులలో ఇన్సూరెన్స్ కటింగ్ చేసుకొని ఉన్నా,వివో మాత్రం అదనంగా ఒక్కొక్కరి నుండి 3350 రూపాయల నుండి 5 వేల రూపాయలు ఇన్సూరెన్స్ అప్పులు ఇప్పించినందుకు,వసూలు చేసినట్లు ఆరోపించారు. లక్ష రుణం




తీసుకున్న వారి నుండి శాంత గ్రూపు,బరిగెల మంగమ్మ గ్రూపు సభ్యులకు స్త్రీ నిధి రుణము 75 వేల రూపాయలు,బ్యాంకు లింకేజీ ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల రుణం ఇప్పించి అధిక మొత్తం వసూళ్లు చేసినట్లు తెలిపారు. రుణం పేరిట అదనంగా ఒక్కొక్కరి నుండి 1000 రూపాయలు అదనంగా ఇచ్చినట్లు సభ్యులు ఆరోపించారు. గ్రామంలో సుమారుగా 10 నుంచి 15 గ్రూపుల వరకు అధికంగా డబ్బులు వసూలు చేసినట్లు వివో పై మహిళా సంఘాల సభ్యులు ఆరోపించారు. విచారణ చేస్తే తమ బండారం బయట పడుతుందేమోనని అధికారుల నుండి ముందస్తు సమాచారం తెలుసుకున్న వెలుగు వివో వసంత కుటుంబ సభ్యులు ఫోన్ పే నుండి బాధితుల ఫోన్ పే లకు ఇన్సూరెన్స్ పేరిట అధికంగా 3500 రూపాయలకు బదులు, 3150 రూపాయలు మాత్రమే,11 మంది సభ్యులకు తిరిగి ఫోన్ పే ద్వారా తిరిగి చెల్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వివో సిఐటియు కార్మిక సంఘ మండల అధ్యక్షురాలుగా, అదేవిధంగా మండల వెలుగు వివో అధ్యక్షురాలుగా కొనసాగుతుందని,గ్రామ సంఘ మహిళా నాయకులు తెలిపారు .తమ పలుకుబడితో అధికారులు అండదండలతో నిరక్షరాస్యులైన మహిళా సంఘాలను ఆసరా చేసుకొని తమ నుండి అధికంగా వసూలు చేసినట్లు ఆరోపణలు బలంగా ఉన్నాయి. వివో ను ఎవరు ఏమి చేయలేరనే ఉద్దేశంతోనే కూలి నాలి చేసుకుంటూ రూపాయి,రూపాయి కూడా పెట్టి, బ్యాంకు లింకేజీ అప్పులను, స్త్రీ నిధి అప్పులను సక్రమంగా కట్టిస్తున్నాని అధికారులను నమ్మ బలికి,లింకేజి,అప్పుల పేరిట ప్రతి సభ్యురాలి నుండి వేల రూపాయలు అధనం చార్జీలతో 30 నుండి 60 నెలల వరకు ఒక్కో సభ్యురాలు నుండి వసూలు చేసినట్లు సమాచారం. మండలం ఏపిఎమ్ నర్సింహారావు విధులు సక్రమంగా నిర్వహించాల్సిన ఉండగా, అ అధికారి కనుసన్నలలో వివో నే తమను అడ్డంగా ముంచిందని,విచారణ అధికారుల ముందే బాధితులు ఆవేధనతో ఆరోపించారు. విచారణ అధికారి అడిషనల్ డి ఆర్ డి ఓ. జయశ్రీ , ఫోన్ లో వివరణ కోరగా బాలాజీ పేట పొదుపు సంఘాల ఆర్థిక లావాదేవిలలో వివో అధికంగా వసూళ్లు చేసినట్లు మహిళా సభ్యులు తమకు తెలిపారని,దీనిపై ఎన్ని డబ్బులు,ఎప్పటినుండి గ్రూపు సభ్యులు నుండి డబ్బుల వసూళ్ల వివరాలు లెక్కలు చేసి జిల్లా డిఆర్డిఏ పీడి మధుసూదన్ కు సమగ్ర రిపోర్టు ఇస్తామని,మీకు వివరాలు అందించలేమని బదులిచ్చారు.

సూర్య
గురువారం 02 జనవరి, 2025

# రైతు బాంధవుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి

### ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి

**రాయలసీమ కోఆర్డినేటర్ జనవరి 01 సూర్య న్యూస్** రైతు బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి





పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిప్ప గిరిలో ఎమ్మెల్యే నివాస గృహంలో నూతన సంవత్సర వేడుకలను నియోజకవర్గం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మధ్య అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఆలూరు నియోజకవర్గం ఆరు మండలాల నుండి వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఎమ్మెల్యేను శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరుపాక్షి కార్యకర్తలతో మాట్లాడుతూ, రాబోయే రోజులు మంచి రోజులని ప్రతి ఒక్కరూ అధైర్య పడకుండా ధైర్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను పక్కనపెట్టి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు. దీంతో కూటమి ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురవుతుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీలో కచ్చితంగా గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. ఆలూరులో నిరంతరం వైసిపి జెండా ఎగరడమే మన అందరి కర్తవ్యం మన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య, ఎమ్మెల్యే సోదరులు శ్రీరాములు, వెంకటేశులు, తనయుడు చంద్ర, అఖిలపక్ష పార్టీ ప్రజాసంఘాల నాయకులు, పాత్రికేయ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున తరలివచ్చి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## చిలమత్తూరు తహశిల్దారు చేతులు మీదుగా సూర్య వెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**చిలమత్తూరు (రూరల్) జనవరి01 సూర్య న్యూస్:** చిలమత్తూరు తహసిల్దార్ యూనస్ బాబు చేతుల మీదుగా సూర్య వెలుగు జాతీయ దినపత్రిక 2025 నూతన సంవత్సర






క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ యూనస్ బాబు మాట్లాడుతూ నవ నిర్మాణ భారతావనికి జర్నలిజం ఎంతో ప్రాముఖ్యమైనదని, సమాజంలో ఉన్నటువంటి అసమానతల పట్ల, వ్యవస్థల్లో ఉన్న లోపాలను ప్రశ్నించ డంలో పత్రిక మరియు మీడియా యొక్క విశిష్ఠతను కొనియాడారు. ఈ సందర్భంగా సూర్య వెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని, అలాగే సూర్య వెలుగు యాజమాన్యానికి, పాత్రికేయులకు, జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యునస్ బాబు, డిప్యూటీ తహసిల్దార్ జనార్ధన్, విఆర్వోలు సోమ్లే నాయక్, అశ్వర్థప్ప, డేవిడ్ రాజ్, రామాంజనేయులు మరియు ఆఫీస్ సిబ్బంది నేల కోటప్ప, శివ శంకర్, వీఆర్ఏలు, వాచ్ అండ్ వార్డ్ వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా లేపాక్షి మండల కన్వీనర్ నారాయణస్వామి జన్మదిన వేడుకలు

**హిందూపురం జనవరి 01సూర్య న్యూస్ :** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండల కన్వీనర్ నారాయణస్వామి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా



నిర్వహించిన లేపాక్షి మండల వైఎస్ఆర్సిపి నాయకులు. చోళ సముద్రంలో కన్వీనర్ జన్మదిన వేడుకలను కోడిపల్లి సర్పంచ్ మంజునాథ్, లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, వైసీపీ లీలావతి, చోళ సముద్రం నాయకుడు కూతల శ్రీనివాసులు, పిసి మోహన్, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కన్వీనర్ నారాయణ స్వామి జన్మదినం పురస్కరించుకొని కేక్ ను కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లొ మండల నాయకులు, సర్పంచ్ లు,కరకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గట్టు రఫిక్



**ఎమ్మిగనూరు టౌన్ జనవరి 01 సూర్య న్యూస్** పట్టణంలో మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ గట్టురపిక్ వార్డు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే స్వగ్రామంలో ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గం ప్రజలు నాపై చూపుతున్న ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తన సంతోషాన్ని తనను కలవడానికి వచ్చిన కార్యకర్తలతో సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు గట్టు అర్షద్, గట్టు తాసిబ్ పాల్గొన్నారు.

## సూర్య వెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన...

# డీఎస్పీ మురళి నాయక్, సిఐలు, ఎస్ఐలు

**పులివెందుల జనవరి 01 సూర్య న్యూస్:**







తక్కువ సమయంలోనే, సూర్య వెలుగు జాతీయ దినపత్రిక ప్రజలకు అండగా, అవినీతిపై ఖండిస్తూ అందరికి అందుబాటులో ఉంటుంది, నిజాన్ని నిర్భయంగా రాసే దమ్మున్న, సూర్య వెలుగు పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పులివెందుల డిఎస్పి మురళి నాయక్, పులివెందుల ట్రాఫిక్ సిఐ హాజీవలి, సిఐ సురేష్ రెడ్డి, వేంపల్లి ఎస్ఐ, రంగారావు, పులివెందుల ఎస్సై తిరుపాల్ నాయక్, లింగాల మండలం ఎస్ఐ మధుసూదన్ రావు, చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అధికారులు మాట్లాడుతూ సూర్య వెలుగు దినపత్రిక అచలు అచలు ఎదుగుతూ అందరి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటున్న సూర్య వెలుగు క్యాలెండర్ ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని అధికారులు తెలియజేశారు.

### ఘనంగా 38వ వార్డులో

## నూతన సంవత్సర వేడుకలు

**నంద్యాల జనవరి 01సూర్య న్యూస్** పట్టణం లోని స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు %జూ×% హెూప్ చర్చి నందు



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరా ముడు పాల్గొన్నారు. బుగ్గరా ముడు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సర వేడుకలు ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. అలాగే చర్చికి విచ్చేసిన వారికి అందరికి కూడా తన వంతు సహాయంగా దాదాపుగా 100 "పప్పు కుక్కర్లు,చీరలు,బెడ్ షీట్లు,ప్లేట్లు" వంటివి బహుమతిగా అందజేశారు. అంతే కాక చర్చి తరుపున గేమ్స్ కండక్ట్ చేసి గెలిచిన వారికి అందరికి కూడా బహుమతులు అందజేశారు. ఈ విధంగా దాదాపుగా 60,000/-? విలువ చేసే వివిధ రకాల బహుమతులు ఆయన అందజేశారు. అంతేకాక అక్కడకి వచ్చిన వారి అందరికీ కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ లీగల్ సెల్ నంద్యాల జిల్లా అధ్యక్షులు నందము బాబురావు ,తాటికొండ మహేష్ బాబు ,జగన్, సతీష్,టీచర్ కమలాకర్ చర్చి పాస్టర్లు,విశ్వాసులు,చర్చి పెద్దలు,హెూప్ యూత్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన నూతన సంవత్సర వేడుకలు

### ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన మండల రెవెన్యూ అధికారులు

**లింగాల జనవరి 01 సూర్య న్యూస్:** నూతన సంవత్సర వేడుకలు పులివెందుల నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం నూతన సంవత్సరం



సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నివాసం లో లింగాల మండలం రెవిన్యూ అధికారులు పుష్పగుచ్చం శుభాకాంక్షలు తెలిపారు తాసిల్దార్ టీ ఈశ్వరయ్య డిప్యూటీ తాసిల్దార్ నరేంద్ర రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ రమణారెడ్డి ఇంచార్జ్ ఆర్ ఐ డాక్టర్ యాదాటి రామగంగాధర్ రెడ్డి యాదవ్ వీఆర్వోలు నారాయణ రామాంజనేయులు అంజి నాగార్జున మనోజ్ వీఆర్వోలు పాల్గొన్నారు మండల ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా చూడాలని 2025 లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాయ చంద్రబాబు నాయుడు మరియు మంత్రి లోకేష్ బాబు పర్యవేక్షణలో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించేందుకు మీ వంతు కృషి చేయాలని తాసిల్దార్ సూచించారు అనంతరం లింగాల మండల రెవెన్యూ సిబ్బంది సంబంధిత ఉన్నతాధికారులకు వెళ్లి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

### శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ని దర్శించుకున్న

## రాష్ట్ర ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్




**గుంతకల్లు జనవరి 01 సూర్య న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ బుధవారం ఉదయం గుంతకల్లు మండలం కసా పురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం రాత్రి ఆలయంలో నిద్ర చేసి బుధవారం ఉదయమే నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి వారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రికి ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని మంత్రి కోరుకున్నారు. అనంతరం మంత్రికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

### సూర్య వెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించిన

## వైద్య అధికారిని, సుభాషిని

**లింగాల జనవరి01 సూర్య న్యూస్:** సూర్య వెలుగు జాతీయ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన లింగాల మండల వైద్య అధికారి పి.సుభాషిని,



కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాం, సూపర్ వైజార్ ఆసియా బేగం, పి హెచ్ ఎన్, కుసుమ కుమారి, ల్యాబ్ ఇంచార్జ్ య0.సురేష్ కుమార్ యాదవ్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని...

# హొలగుంద మండల ఎస్సీలకు కేటాయించాలి

### పార్టీ కోసం కృషిచేసిన చిన్నహ్యేట శేషగిరికి అవకాశం కల్పించాలి

**హొళగుంద జనవరి 1 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఈసారి తాలూకా నాయకులు హొలగుంద మండల ఎస్సీలకు ప్రాధాన్యతను కల్పించాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తోక వెంకటేష్, ఖాదర్ లు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో మార్కెట్ యార్డ్ కమిటీ ఎస్సీ రిజర్వ్ జనరల్ స్థానంగా కర్నూలు కలెక్టర్ ప్రకటించడంతో ఆలూరు మార్కెట్ యార్డ్ స్థానాన్ని మండల ఎస్సీలకు కేటాయించాలని వారు అన్నారు. అంతేకాకుండా పార్టీకి ఎల్లవేళలా కృషి చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న హొలగుంద మండల మాజీ తెలుగు యువత కార్యదర్శి చిన్నహేట శేషగిరి కి ఆలూరు మార్కెట్ స్థానాన్ని కేటాయించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్నహేట శేషగిరి మండలంలో పార్టీ అభ్యున్నతి తో పాటు దళితుల అభ్యున్నతి కోసం ఎంతో పాటు పడ్డారని గత మూడు దశాబ్దాలుగా తెదేపా పార్టీని నమ్ముకుని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నో సేవలు అందించారని అన్నారు. అలాగే నియోజకవర్గంలో అన్ని వర్గాలను కలుపుకొని పోయి పార్టీ పటిష్టతకు తమవంతుగా కృషిచేసిన దళిత వర్గంలో మండలం నుండి అగ్రగన్యులుగా నిలిచారని అన్నారు. గతంలో ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ పదవులను నియోజకవర్గంలోని వివిధ మండలాల వారు అనుభవించారని అయితే హొలగుంద మండలానికి మాత్రం ఇప్పటిదాకా ఆ అవకాశం ఏ ఒక్క నాయకుడు కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తపరిచారు. అయితే పార్టీలోని వారు వారు తమ మధ్య ఉన్న విభేదాలను



పక్కనపెట్టి పార్టీకి వెన్నుదన్నుల ఎల్లవేళలా అండగా ఉంటూ అన్ని సామాజిక వర్గాలతో అనుకూలంగా ఉన్న వ్యక్తికి ఆలూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవిని అందిస్తే ముమ్మందు పార్టీకి మరింత బలం చేకూరుతోందని విభేదాలను పక్కనపెట్టి పార్టీ పూర్వ వైభవం కోసం పరితపించే వ్యక్తికి అంతేకాకుండా హొలగుంద మండలానికి చెందిన చిన్నహేట శేషగిరి కి ఈ ఒక్కసారి పార్టీ పెద్దలు అవకాశం కల్పించాలని లేకపోతే మండలం నుండి పెద్ద ఎత్తున దళిత సంఘాల ద్వారా ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా పార్టీ పెద్దలు సౌమ్యుడు మృదుస్వభావి అందరితో చనువుగా కలిసిపోయే చిన్నహ్యేట శేషగిరి కి ఈ ఒక్కసారి అవకాశం కల్పిస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సైతం మండలం నుండి మంచి పట్టు సాధించవచ్చని అలాగే నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఇప్పటిదాకా ప్రతి పదవిలోనూ వెనుకబడిన హొళగుంద మండలానికి అవకాశం కల్పించిన వారవుతారని, ఇప్పటికైనా మండలానికి తగిన స్థానం కల్పిస్తూ ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్గా చిన్నహ్యేట శేషగిరి పేరును ఖరారు చేసి విభేదాలు లేకుండా అందరితో కలుపుకొని పోయేలా చూడాలని పార్టీ పెద్దలు ముఖ్య నాయకులకు మండల తెదేపా యువ నాయకులు తోక వెంకటేష్ ఖాదర్ తదితరులు అన్నారు. మరి ఆలూరు మార్కెట్ యార్డ్ పదవి నిజమైన పార్టీ సేవకులకు దక్కుతుందో లేదా ఇందులోనూ రాజకీయ జరుగుతుందా అన్నది వేచి చూడాలి మరి...!

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## జన్మదినం సందర్భంగా అన్నదానం

**పామిడి జనవరి 01 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల చెన్నకేశవరెడ్డి మరియు జనార్దన్ రెడ్డి జన్మదినం సందర్భంగా



పామిడి పట్టణంలో ఉన్నటువంటి పెన్నా నది ఒడ్డున షిరిడి సాయిబాబా దేవాలయం నందు బుధవారం మాల ధరించిన స్వాములకు మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని కోరుకుంటున్నాను ఎందుకంటే ఇలాంటి నాయకులు ఉంటే బడుగు బలహీన వర్గాలకు ఎక్కడైనా సమస్య ఉంటే ఆపద ఉందని వస్తే అందర్నీ కలుపుకొని పోయి నాయకుడు ఉన్నందువల్ల కొందరి జీవితాలు బాగుపడతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాల ధరించిన స్వాములు చెన్నకేశవరెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ముగ్గురమ్మల జాతరలో మైలవరం ఎమ్మెల్యే

## వసంత కృష్ణప్రసాదు

**దొనబండలో కన్నులపండువగా అమ్మవార్ల ఉత్సవాలు**



**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 01 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని దొనబండలో గ్రామంలో ముగు ్గరమ్మల దేవస్థానంలో జాతర కార్యక్రమం బుధవారం ఘనంగా జరుపుకున్నారు. దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ జాతరలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ముగ్గురమ్మలు మారియమ్మ, సత్తెమ్మ, కాళియమ్మలను దర్శించుకున్నారు. అమ్మవార్లకు పూజలు చేశారు. జాతీయ రహదారి నుంచి కనకతప్పెట్ల మేళతాళాలతో ర్యాలీగా ఆలయానికి చేరుకున్నారు. భక్తులకు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవార్ల చల్లని దీవెనలతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

### రఘురామ్ కు ఎమ్మెల్యే తాతయ్య

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**జగ్గయ్యపేట జనవరి01 సూర్యన్యూస్** పట్టణంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ నివాసంలో నూతన సంవత్సరం వేడుకలు




ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు, కూటమి నాయకులు ఎన్టీఆర్ జిల్లా నుంచి ఏడు నియోజకవర్గాల నుంచి వచ్చిన కార్యకర్తలు ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరామ్ చిన్నబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,నియోజకవర్గ,మండల పార్టీ అధ్యక్షులు,పార్టీలో అన్ని స్థాయిల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

**నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో**
**ఆయురారోగ్యాలతో ఉండాలి - వైకుంఠం ప్రసాద్ & వైకుంఠం జ్యోతి**

**కర్నూలు బ్యూరో జనవరి 01 సూర్య న్యూస్:** కర్నూలు జిల్లాలోని ఆలూరు నియోజకవర్గ కేంద్రం ఆలూరు పట్టణంలోని గెస్ట్ హౌస్ నందు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ఉత్సాహంగా



జరిగాయి. కార్యకర్తలు అభిమానులు నాయకులు అధికారులతో సందడి వాతావరణం నెలకొంది. కార్యకర్తలు నాయకుల మధ్య కేకును కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్ & టీడీపీ మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైకుంఠం ప్రసాద్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ప్రజలందరికీ హృదయ పూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025వ సంవత్సరం మన ఆలూరు నియోజకవర్గం ప్రజలందరికీ మంచి జరగాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ నూతన సంవత్సరంలో రైతులందరికీ మంచి పంటలు పండాలని, రైతులందరూ లాభదాయకంగా ఉండాలని రైతులు బాగున్నప్పుడే దేశ,రాష్ట్ర ప్రజలు అందరూ బాగుంటారని ఆయన తెలిపారు. నియోజకవర్గమును పూర్తి స్థాయిలో అభివృద్ధి పరచుటకు తన వంతు కృషి చేస్తానని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతానాని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఏవైనా సరే తమ దష్టికి తీసుకువస్తే వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేసి సమస్యలు తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అయితే పూలదండలు గాని, పూల బొకేలు గాని తీసుకురావద్దని చెప్పినవైకుంఠం ప్రసాద్ విజ్ఞప్తి మేరకు అభిమానులందరూ పుస్తకాలు, పెన్నులు,తీసుకుని వచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలోఅన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి సవితమ్మ మరియు ఎంపీ పార్థసారథిలను కలిసిన

## ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్



**చిలమత్తూరు (రూరల్) జనవరి 01సూర్య న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అయిన బేకరీ గంగాధర్ శ్రీ సత్య సాయి జిల్లా మంత్రివర్యులు సవితమ్మను మరియు హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కె పార్థసారథిలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బేకరీ గంగాధర్ మరియు చిలమత్తూరు మండల టిడిపి నాయకులు పాల్గొనడం జరిగినది.


## పత్తికొండ డిఎస్పి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**డిఎస్పి ని సన్మానించిన పోలీసులు, ప్రజాప్రతినిధులు**

**రాయలసీమ కోఆర్డినేటర్ జనవరి 01 సూర్య న్యూస్**







2025 నూతన సంవత్సర వేడుకలు పత్తికొండ డి.ఎస్.పి కార్యాలయంలో బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. డిఎస్పి వెంకటరామయ్యను పోలీసు అధికారులు, రాజకీయ ప్రజాప్రతినిధులు, పాత్రికేయ సంఘాల నాయకులు, తదితరులు హాజరై శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. పత్తికొండ, దేవనకొండ, ఆస్పరి, సిఐలతో పాటు , పత్తికొండ డివిజన్లోని ఎస్ఐలు ఏ ఎస్ ఐ లు హెడ్ కానిస్టేబుల్ లో పోలీసులు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్ ని కట్ చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయ సంఘాల నాయకులు మాట్లాడుతూ, విధి నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహించి పోలీసు గౌరవాన్ని పెంచిన అధికా రి డిఎస్పి వెంకటరామయ్య అని కొనియాడారు. ఇలాంటి అధికారి సబ్ డివిజన్లో ఉండడం చాలా సంతోషకరమన్నారు. ఎక్కడ ఏమి జరిగినా క్షణాల్లో సమాచారాన్ని చీర తీసే దాంట్లో డిఎస్పి వెంకటరామయ్య మిన్న అన్నారు. జిల్లాలో అందరితో తత్సంసంబంధం కలిగి తోటి పోలీసు అధికారులకు విధుల పట్ల సారథి వహించి పోలీస్ శాఖలో అనేక అవార్డులతో పాటు, పోలీస్ యూనియన్ అధ్యక్షుడిగా ఉంటూ గతంలో ప్రజలకు సేవలు చేశాడన్నారు. 2025 నూతన సంవత్సరములు సబ్ డివిజన్లో అందరికీ మేలు జరగాలని, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో కలిసి మెలిసి ప్రశాంత జీవితం కొనసాగించాలని, కోరుకున్నట్లు డిఎస్పి వెంకటరామయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన ఆలూరు సాంబ శివారెడ్డి**

**బుక్కరాయసముద్రం జనవరి 1 సూర్య న్యూస్** అనంతపురం జిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో, అభివృద్ధి చెందాలని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి




నేత ఆలూరు సాంబశివారెడ్డి ఆకాంక్షించారు. అనంతపురం నగరంలో ఉన్న ఆయన స్వగృహం నందు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుతున్నారు. ఆలూరు సాంబశివారెడ్డికి వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజాప్రతినిధులు అభిమానులు పలువురు మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వైయస్ఆర్సీపీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను నెమరేసుకుంటూ పొరపాట్లకు తావు లేకుండా నూతన ఆలోచనలతో ప్రజలంతా ముందుకు సాగాలన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం నెరవేర్చలేని హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి మోసపోకుండా వైఎస్ఆర్సిపిని గెలిపించుకోవడానికి ఉన్నారని జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భాస్కర్, సర్పంచ్ ఏ పార్వతి, లక్ష్మీనారాయణ, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, బండి పురుషోత్తం, మడకశిర చంద్రమోహన్ ,నందినేని మల్లికార్జున, ముత్యాల శ్రీనివాసులు, పూల రంగ,పూల రవి, బాలాజీ, పూసల సంఘం హనుమంతు , కోమటి, శేషు, ముగియన్న, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


### కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలి...

## మంచి మాత్రమే జరగాలి

**- ఆలూరు ఎమ్మెల్యే బి విరుపాక్షి**

**కర్నూలు బ్యూరో జనవరి 01 సూర్య న్యూస్:** నూతన సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలతో పాటు ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలకు తమ





శ్రేయోభిలాషులకు మంచి జరగాలని మంచి మాత్రమే జరగాలని ఆలూరు తాలూకా ఎమ్మెల్యే బి.విరుపాక్షి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన తన స్వగృహంలో బివిఆర్ అభిమానులు వైకాపా నాయకులు, కార్యకర్తల నడుమ భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. అనంతరం కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ వైకాపా అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి , మరియు ఇతర పార్టీ పెద్దలకు శుభాకాంక్షలు తెలుపుతూ, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న వైకాపా ముఖ్య నాయకులకు ఆలూరు తాలూకా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ పట్టిష్టత కోసం పోరాడే వారందరూ కూడా పార్టీలో అభివృద్ధి కోసం పని చేయాలని పార్టీకి కార్యకర్తలు వెంట ఉండి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు బి వెంకటేష్, బి శ్రీరాములు, తనయుడు చంద్ర, ఆరు మండలాల కన్వీనర్లు, ఎంపీటీసీలు ఇతర పార్టీ పెద్దలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### బి జె పి పట్టణ అధ్యక్షురాలుగా

## ఏకగ్రీవంగా ఎన్నిక



**హిందూపురం జనవరి01సూర్య న్యూస్** పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ బుధవారం హిందూపురం పట్టణ అధ్యక్షురాలుగా 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి నిఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జన సంఘ్ సమయం నుండి ఇప్పటి భారతీయ జనతా పార్టీ వరకు హిందూపురం పట్టణ చరిత్రలో ఒక మహిళను పట్టణ అధ్యక్షురాలుగా మొదటిసారి ఎన్నుకోవడం జరిగింది గత 25 సంవత్సరాలుగా పార్టీలో నిస్వార్థ కార్యకర్తగా పనిచేస్తూ అనేక ఉద్యమాల్లో పాల్గొని ప్రజల కోసం పోరాడి,రెండుసార్లు కౌన్సిలర్ గా పోటీ చేసి ప్రస్తుతం కౌన్సిలర్ గా గెలుపొందిన నన్ను గుర్తించిన పార్టీకి సదా విధేయులుగా ఉంటానని,మరియు మహిళకు ప్రాధాన్యత ఇచ్చి సామాన్య కార్యకర్త అయిన నన్ను గుర్తించినందుకు రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి అందర్నీ కలుపుకొని అందరి సహకారంతో మరింతగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేస్తున్నాను మరియు నా అధ్యక్ష పదవి ఎన్నికకు సహకరించిన స్థానిక నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూన్నా ను అని అంజ్జలి రమేష్ రెడ్డి తెలిపారు.

### ద్విచక్ర వాహనదారులు

## హెల్మెంట్ ధరించాలి

**కొత్తపేట డిఎస్పి గోవిందరావు**

**ఆత్రేయపురం జనవరి 01సూర్య న్యూస్ :** ద్విచక్ర వాహనదారులందరూ తలకు హెల్మెట్ ధరించాలని కొత్తపేట డిఎస్పి గోవిందరావు అన్నారు. బుధవారం కొత్తపేట డిఎస్పి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శిరస్త్రాణాలు





లేకపోవడం వల్ల ద్విచక్ర వాహన దారులు ఎంతో మంది చనిపోతున్నారు అని అన్నారు. అలా వాహనదారుడు ప్రమాదాలకు గురి కావడం వల్ల వాళ్లను నమ్ముకున్న కుటుంబం రోడ్డున పడుతుందని, కావున ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పక తలకు హెల్మెట్ ధరించాలని డీఎస్పీ గోవిందరావు అన్నారు. ముందుగా మా సిబ్బంది నుంచి శిరస్త్రాణాలు ధరించే ప్రక్రియ మొదలు పెడుతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో రావులపాలెం టౌన్ సీఐ, శేఖర్ బాబు, కానిస్టేబుల్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి ఆటల పోటీల కరపత్రాలు ఆవిష్కరణ

**జగ్గయ్యపేట జనవరి01 సూర్యన్యూస్** డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్ మరియు ప్రజానాట్యమండలి సంయుక్తాధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా "సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు" అనే నినాదంతో మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఈనెల 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించే గ్రామస్థాయి ఆటల పోటీల కరపత్రాలను మంగళవారం రాత్రి ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి గ్రామ యువత పేకాట, జూదం వంటి వాటి వైపుకు వెళ్లకుండా క్రికెట్, షటిల్, చెస్, క్యారమ్స్, వ్యాసరచన, కబాడ్డి, ముగ్గులు,





రన్నింగ్, సైకిల్ స్లో, మోకులాగుడు, మ్యూజికల్ చైర్స్, రన్నింగ్ వంటి పోటీలను నిర్వహిస్తామని, ఈనెల 14వ తేదీన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందిస్తామని అన్నారు. అనంతరం 2025 నూతన సంవత్సరం సందర్భంగా ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు షేక్ గౌస్ మియా, ఎస్ రామనాథం, జే వెంకటరావు, షేక్ బడే మియా, షేక్ మీరా సాహెబ్, దంతాల వెంకటేశ్వర్లు, కోటా రవికుమార్, ఎస్ ప్రణయతేజ, క్రీడాకారులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 02 జనవరి, 2025

# ఏపి స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళ



**కర్నూలు జిల్లా జనవరి 01 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు జనవరి 3వ తేదిన జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్ ఆనంద్ రాజ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ వి.రమాదేవి ,బుధవారంపత్రిక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు శుక్రవారం ఉదయం 10గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో %దీమీ% సెక్యూరిటీస్ ,%ాదీ×% లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్ ఏదైనా డిగ్రీ, చదివి 19-45 సంవత్సరాల లోపు వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఈ జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 16 నుండి 21 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్ కార్డ్, రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాల కోసం 9010003132 నంబర్ను సంప్రదించగలరన్నారు.

# కారు బైక్ డీ ఒకరు మృతి

**దుత్తలూరు జనవరి 01 సూర్య న్యూస్** మండలంలోని ఎన్ హెచ్ 565 జాతీయ రహదారిపై బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే నర్రవాడ



గ్రామానికి చెందిన వెంగయ్య (53) దుత్తలూరు భారత్ పెట్రోల్ బంక్ వద్ద అయిల్ పిలింగ్ చేసుకుని తిరిగి నర్రవాడ గ్రామానికి వస్తుండగా ఎదురుగా మితిమీరిన వేగంతో వస్తున్న కారు ఢీకొనడంతో మోటర్ బైక్ పై వస్తున్న వెంగయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందారు. మృతునికి ముగ్గురు పిల్లలు, భార్య ఉన్నారు. అయితే గత కొంత కాలంగా ఆయన భార్య అనారోగ్యంతో మంచం మీద ఉంటుంది. మృతి చెందిన వ్యక్తి వృద్ధాప్యంలో ఉన్నప్పటికీ వారి కుటుంబ జీవనాధారం సర్వం తానై మోస్తున్న క్రమంలో ఈరోజున మృత్యువాత చెందడం చాలా బాధాకరమని గ్రామంలోని పలువురు అంటున్నారు. ఈమధ్య రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నటువంటి క్రమంలో దుత్తలూరు మండల ఎస్సై పి ఆదిలక్ష్మి పలు చోట్ల రోడ్డు ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది.అయినప్పటికీ వాహనదారులు అధిక వేగంతో వస్తున్నారని మండలంలోని పలువురు అంటున్నారు. పైగా పెట్రోల్ బంక్ యాజమానులు బంకు నుండి బయటకు వచ్చు దారిలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయడం వలన హైవేలో వచ్చేటువంటి వాహనాలుకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని స్థానికులు అంటున్నారు.

## గోపాలపురం చిర్ల స్వగృహం వద్ద ఘనంగా
# నూతన సంవత్సర వేడుకలు

**రావులపాలెం జనవరి 01సూర్య న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి స్వగృహం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా కలియుగ దైవం వాడపల్లి





శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పండితులు వేదమంత్రాలతో జగ్గిరెడ్డి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం అందజేశారు. ఈ వేడుకల్లో కొత్తపేట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు, అధికారులు, ఉద్యోగులు,అలాగే జిల్లా నలుమూలల నుండి వేలాదిగా జనం పాల్గొని ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్న
# భూమి ఇన్ఫ్రా రియాల్టీ సంస్థ సభ్యులు

**నెల్లూరు జనవరి 01 సూర్య న్యూస్** నగరంలోని స్థానిక చిల్డ్రన్ పార్క్ సమీపంలో గల భూమి ఇన్ఫ్రా రియాలిటీ కార్యాలయం నందు చైర్మన్ కోటేశ్వరరావు, ఎండి శ్రీహరి కృష్ణ



రెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు మార్కెటింగ్ సభ్యులు, ఖాతాదారులతో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నెల్లూరు పరిసర ప్రాంతాల్లో రేగడచెలిక, దామరమడుగు, ఆమంచర్ల, తదితర ప్రాంతాలలో సామాన్య ప్రజలకు అందుబాటులో వెంచర్లను ప్రారంభించామని ఖాతాదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు... అదేవిధంగా జనవరి 5వ తేదీన రేగడచేలిక లో కొంత వెంచర్ను ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు... భూమి ఇన్ఫ్రా రియాల్టీ వెంచర్లలో పెట్టుబడి పెట్టి అధిక ఆదాయాన్ని పొందాలని కోరారు... ఈ కార్యక్రమంలో నరసయ్య ,భవాని ,రాజార త్నం, భూమి ఇన్ఫ్రా రియాలిటీ సంస్థ సభ్యులు ఖాతాదారుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ



**పులివెందుల జనవరి01 సూర్య న్యూస్ :** పులివెందుల పట్నంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( మెయిన్ )బ్రాంచ్ లో బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాగా చదువుతున్న పేద విద్యార్థులకు రజిత నిహారిక లకు ఎస్బిఐ చీఫ్ మేనేజర్ శ్యామలరావ్ సైకిలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షల తో చదువులో ప్రతిభ చూపుతున్న పేద విద్యార్థులను మరింత ప్రోత్సహించే విధంగా సైకిలను పంపిణీ చేశామన్నారు.

# ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## ఎమ్మెల్యే సత్యానందరావుకు శుభాకాంక్షల వెల్లువ







**ఆత్రేయపురం జనవరి 01సూర్య న్యూస్ :** కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వాడపాలెం వెంకటేశ్వర స్వామివారి ఆలయ అధికారుల ఆధ్వర్యంలో వేద పండితులు ఎమ్మెల్యే స్వగృహం వద్ద సత్యానందరావు కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం అందజేశారు.కొత్తపేట నియోజకవర్గం ప్రజలు, తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి నాయకులు, అధికారులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో సత్యానందరావు శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చి ఎమ్మెల్యేకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ఈ నూతన సంవత్సరం అందరికీ విజయాలను ప్రసాదించాలని సత్యానందరావు ఆకాంక్షించారు.

## మండలంలో ఘనంగా మాజీ ఎంపీ కవిత
# జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ జనవరి 01 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలో బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత





పుట్టినరోజు సందర్భంగా బుధవారం బయ్యారం ఎస్సీ కాలనీ, గంగ బజారు, ఉప్పలపాడు గ్రామాలలో గల అంగన్వాడి సెంటర్ లలో అంగన్వాడి పిల్లలకు కుర్చీలు,స్వీట్స్, పండ్లు వితరణ చేశారు.అనంతరం బయ్యారం మెయిన్ రోడ్డు సెంటర్ నందు కేక్ కట్ చేసి టపాసులు పేల్చి కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు,పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,తాత గణేష్,ఆంగోత్ శ్రీకాంత్,సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఏనుగుల ఐలయ్య,వజ్ర భద్రయ్య,భానోత్ లక్ష్మణ్ నాయక్, బానోత్ మురళి నాయక్, యాకయ్య, జగన్, శ్రీనివాస్, ఉదయ్, సంపత్, పొదుగు సుగుణ, టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులు కవిత అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకంబలూరు మెట్ట నుండి సిరివెళ్ల వెళ్ళు
# రోడ్డు బాగు చేయండి : సిపిఎం

**గుంతల మయంగా మారిన రోడ్డు పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**



**రుద్రవరం జనవరి 01సూర్య న్యూస్** దెబ్బతిన్న రోడ్డును మరమ్మతులు చేపట్టాలని సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు టి రామచంద్రుడు కోరారు.బుధవారం ఆయన మాట్లాడుతూ సిరివెళ్ల, రుద్రవరం మండలాలను కలుపుతూ ఉన్న ఆర్ అండ్ బి రహదారిలో సిరివల్ల నుండి చిన్న కంబలూరు మెట్ట మధ్య గల సుమారు నాలుగు కిలోమీటర్లు మేరా రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. రోడ్డుపై రాళ్లు తేలి, మోకాళ్ళ లోతు వరకు గుంతలు ఏర్పడి, చిన్నపాటి వర్షానికి రోడ్డంతా బుదదమయంగా మారి బైకులు జారి పడి దెబ్బలు తగడం, ఆటోలు బోల్తావడి ప్రజల కాళ్ళు,చేతులు ఇరగడం, ట్రాక్టర్ల పై ఎత్తుకెళ్లే వడ్ల బస్తాలు, మందు బస్తాలు కింద పడిపోవడం, ట్రా ట్రాలీలు తలకిందులా పడి దెబ్బ తినడం ఒక్కొక్కసారి తీవ్రమైన ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుగుచున్నా చూసి చూడనట్లు ఆర్ అండ్ బి అధికారులు మరియు గత పాలకులు వ్యవహరిస్తున్నారు. ప్రతి రోజు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు , స్కూలు మరియు కాలేజీలకు వెళ్ళు విద్యార్థులు, పొలాలకు విత్తనాలు ఎరువులు పురుగుమందులు తెచ్చుకొని రైతులు మరియు రోగాల బారిన పడి వైద్యం కోసం నంద్యాల కు హాస్పిటల్ కి వెళ్ళు వారు , ప్రయాణికులు గత ఐదారు సంవత్సరాల నుండి గుంతల మయంగా మారిన రోడ్లతో ఎంతో నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు మరియు ప్రస్తుత ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు వెంటనే స్పందించి రోడ్డును వేయించ గలరని సిపిఎం పార్టీగా కోరుచున్నాము. కొత్త సంవత్సరంలోనైనా రోడ్డు బాగు చేస్తారని ఆశిస్తున్నాము.. త్వరలో నే ఆర్ అండ్ బి ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రం సమర్పి స్తామని, జిల్లాలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రుడు కోరారు.

## మైలవరంలో ఘనంగా
# నూతన సంవత్సర వేడుకలు

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 01 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా



జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం పాల్గొన్నారు.తెలుగు యువత మైలవరం నియోజకవర్గ అధ్యక్షులు లంకా లితీష్ ఆధ్వర్యంలో కేకును కట్ చేశారు. అనంతరం అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గజమాలతో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.2025 నూతన సంవత్సర క్యాలెండర్లను, పి.ఆర్.టీ.యూ, క్యాలెండర్లు, డైరీలను క్యాలెండర్ను కూడా ఆవిష్కరించారు. ఎన్డీఏ నాయకులు, అధికారులు, కూటమి కుటుంబ సభ్యులు అక్కడకు విచ్చేసి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.జి.కొండూరు మండల టీడీపీ అధ్యక్షులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య) జన్మదిన వేడుకల సందర్భంగా కేకును కట్ చేశారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు సాంబశివరెడ్డి కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు
# తెలిపిన జడ్పీటిసి నీలం భాస్కర్




**బుక్కరాయసముద్రం జనవరి0 1 సూర్య న్యూస్** అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివరెడ్డి కి నూతన సంవత్సరం సందర్భంగా ఆయన స్వగృహం నందు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటిసి భాస్కర్ . ఈ సందర్భంగా జెడ్పీటిసి భాస్కర్ మాట్లాడుతూ శింగనమల నియోజవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సరం సరికొత్త ఆనందాలను అంతులేని ఐశ్వర్యాలను సుఖ సంతోషాలను ఆయుఆరోగ్యాలను ప్రసాదించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను తెలిపారు.ఈ కార్యక్రమంలో చెదుళ్ల శ్రీనివాసులు రెడ్డి , లక్ష్మీనారాయణ, అమ్మవారిపేట రంగా,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ , భయపరెడ్డి, చికెన్ నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లె బోటిక్‌లో అగ్ని ప్రమాదం



**వేంపల్లె జనవరి 01 సూర్య న్యూస్:** విద్యుత్ షాక్ షాట్ సర్క్యూట్ కారణంగా నూతన సంవత్సరం రోజు వేంపల్లిలో తీవ్ర నష్టం వాటిల్లింది వేంపల్లి పట్నంలోని రెడ్డి నగర్ లో గల సుమంగళి బోటిక్ లో బుధవారం షాక్ సర్క్యూట్ తలెత్తింది. బాధితురాలు సుష్మా మాట్లాడుతూ దాదాపు కోటి 70 లక్షల మేర నష్టం జరుగుతుందని ఆమె వాపోయారు బోటిక్ లో ఉన్న దుస్తులతో పాటు మిషన్లు కూడా మొత్తం కాలిపోయాయి బూడిద పాలు అయ్యాయి ఫైర్ అధికారులు ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలు ఆర్పి వేశారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన
# బాధితులకు కంబాల శ్రీనివాసరావు చేయూత

**బియ్యం, పది వేల రూపాయలు ఆర్థిక సాయం**





**తూర్పుగోదావరి /గోకవరం డిసెంబర్ 01 సూర్య న్యూస్:** అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధితులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారు. వారికి నేనున్నానంటే భరోసా కల్పించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం ఎం. రావిలంక గ్రామానికి చెందిన. ప్రబందిక నాగేశ్వరరావు, తిపన్న కన్నాయమ్మల ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా ఖాళీ బుడిదయ్యాయి. కట్టుబట్టలతో నడిరోడ్డు మీద పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు రామసేన సభ్యులు బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, ఇనకోటి బాపన్న దొర, బాధితుల వద్దకు పంపించారు. వారు బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఒక్కొక్క కుటుంబానికి 5,000 వేలు రూపాయలు, నగదును 25 కేజీలు బియ్యాన్ని కంబాల శ్రీనివాసరావు తరపున రామసేన, బిజెపి నాయకులు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వరసాల ప్రసాద్ మాట్లాడుతూ అగ్ని ప్రమాద బాధితులకు కంబాల శ్రీనివాసరావు అన్ని విధాల సహాయ సహకారం అందిస్తారన్నారు. ప్రభుత్వ తరపున రావాల్సిన రాయితీలను బాధితులకు అందేలా బీజేపీ పార్టీ తరుపున కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ, కట్టా కళ్యాణ్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఎస్. రాయుడు, బీజేపీ నాయకులు మందపాటి సతీష్, శివ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు వ్యక్తులు మృతి మరొకరికి సీరియస్**

**చిలకలూరిపేట జనవరి 01సూర్య న్యూస్ :** కొత్త సంవత్సరంలో మార్టూరు మండలం రాజుపాలెం డొంక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి



చెందారు. ఒక మహిళకు తీవ్ర గాయాలయి విషమ పరిస్థితుల్లో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ సంఘటనకు సంబంధించిన ప్రకారం బాపట్ల జిల్లా మార్టూరు వైపు వెళుతున్న ముగ్గురు వ్యక్తులు లారీని ఢికొనడంతో ఈ ప్రమాదం జరిగిందని 108 సిబ్బంది ప్రాథమిక సమాచారం తెలిపారు. విజయనగరంకు చెందిన కొల్లి రాంబాబు, విజయవాడకు చెందిన పల్లెపు గోపి, కొల్లి ఉమా ముగ్గురు కలిసి బైక్ పై మార్టూరు జాతీయ రహదారి వైపు వెళుతున్నారు. అయితే లారీ వీరిని ఢీకొందా? లారీ నీ వీరు ఢీకొన్నారా అనేది మాత్రం తెలియలేదు. ఈ ప్రమాదంలో విజయనగరం చెందిన కొల్లి రాంబాబు, విజయవాడకు చెందిన పల్లపు గోపి అక్కడికక్కడే మృతి చెందారు. కొల్లి ఉమా అనే మహిళకు తీవ్ర గాయాలు కావడంతో 108 సిబ్బంది చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం వేరే ఆసుపత్రికి తరలించే ప్రయత్నం.


## నియోజకవర్గ ప్రజలకు... నూతన సంవత్సర శుభాకాంక్షలు

**మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని**

**చిలకలూరిపేట జనవరి 01సూర్య న్యూస్ :** నూతన సంవత్సరంకొత్త నిర్ణయాలతో, సరికొత్త ఆలోచనలతో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా ముందుకు సాగుతుండటం అభినందనీయం అని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పేర్కొన్నారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీ హరి బాబు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మున్సిపల్ సిబ్బంది ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024కు వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరం 2025లోకి అడుగిడిన శుభ సందర్భంగా మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కి చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు హృదయ పూర్వక నూతన ఆంగ్ల సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రత్తిపాటి పుల్లారావు నాయకత్వంలో, వారి సహాయ సహకారాలతో పట్టణ అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కాలని,పట్టణం అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు, కొత్త ఏడాదిలో రైతులు, మహిళలు, వ్యాపారులు సహా అన్నివర్గాల వారికి మంచి జరగాలని, తలపెట్టే పనులు విజయం చేకూరి, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ అబ్దుల్ రహీం, ఆర్వో సుబ్బారావు, ఏఈ శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరి సదాశివరావు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎస్ సుభాని, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టిడిపి నాయకులు మద్దిబోయిన శివ,మురకొండ మల్లిబాబు, ముల్లా కరీముల్లా, తోట బ్రహ్మ స్వాములు, రియాజ్, నాగ పూర్ణచంద్రరావు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల నేనిచరణ్ తేజ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్లంబర్స్ యూనియన్

**చిలకలూరిపేట జనవరి 01సూర్య న్యూస్** పట్టణంలోని మండలం నేని నియోజకవర్గ జనసేన పార్టీ యువ నాయకులు మండలం నేని చరణ్ తేజ నిశ్రీ గంగాభవాని ప్లంబర్స్




యూనియన్ కమిటీ నాయకులు, సభ్యులు గౌరవప్రదంగా కలిసి పూలమాలవేసి, డైరీ బహుకరించి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన యువ నాయకులు మాట్లాడుతూ 2024 ఏడాది మాత్రం అందరికీ ప్రత్యేకమని, గత ప్రభుత్వం అరాచక పాలన నుంచి జనానికి విముక్తి కల్పించిందని, ఐకమత్యంతో ఓటర్ల ముందుకొచ్చిన కూటమికి అఖండ విజయాన్ని అందించిందని పేర్కొన్నారు.ప్రజలిచ్చిన ఘనమైన తీర్పుకు అనుగుణంగానే పాలనలో కూటమి సర్కారు మార్పును చూపుతోందని పేర్కొన్నారు. కష్టకాలంలో బాధితులకు బాసటగా నిలుస్తోంది. కొత్త ఏడాది ప్రగతి కానుక ఇస్తామంటూ కూటమి ప్రభుత్వం హామి ఇచ్చిందన్నారు. అదేవిధంగా వారి ప్లంబర్స్ యూనియన్ ఇలా సత్కరించటం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పిచ్చేశ్వరరావు, కోశాధికారి కుప్పల శ్రీనివాసరావు, యూనియన్ సభ్యులు రమేష్ వీరితోపాటు జనసేన సైనికులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ



**అశ్వాపురం జనవరి 01 సూర్య న్యూస్:** మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కి వెళ్లి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి మండల నాయకత్వం అందరికీ కేకు తినిపించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం పినపాక నియోజకవర్గం లో ఉన్న ప్రజానీకమంతా సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, భూ రెడ్డి వెంకట్ రెడ్డి, భద్రారెడ్డి, తెల్లం వీరభద్రం, గొల్లపల్లి నరేష్, హర్ష సాయి, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా హై స్కూలును ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు పెళ్లి చేయడం చట్టరీత్యా నేరం..జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**

**యాడికి జనవరి 01 సూర్య న్యూస్ :** మండలంలోని వేములపాడు వద్ద ఉన్న కస్తూరిబా హైస్కూలును అనంతపురం



జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మొదటగా హైస్కూల్లోని ఆర్వో ప్లాంట్ ను తనిఖీ చేసి పిల్లలకు ఆరోగ్యకరమైన మంచినీటిని అందించాలని సిబ్బందికి సూచించారు. అటు తర్వాత కిచెన్ పరిశీలించి అక్కడ పని చేస్తున్న వంట సిబ్బందితో పిల్లలకు రుచికరమైన ఆరోగ్యకరమైన వంటను చేసి అందివ్వాలని వంటలు నాణ్యత కోసం రాజీ పడకూడదని వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అటు తర్వాత పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించడం జరిగింది. పిల్లలతో ఆయన మాట్లాడుతూ చదువు యొక్క గొప్పతనం గురించి తెలియజేస్తూ, ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని అలాగే మాతృభాష అయినా తెలుగులో కూడా మంచిపట్టు సాధించాలని మీ గ్రామాలలో ఉన్న ఆడపిల్లలను కూడా చదువుకునేలా ప్రోత్సహించాలని, ప్రస్తుత సమాజంలో చదువు లేకపోతే




మనుగడ సాగించడం కష్టమని విద్యార్థులకు వివరించడం జరిగింది. కస్తూరిబా హైస్కూల్లో సీటు రావడం ఎంతో కష్టమని వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని సత్ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు మీ గ్రామాలకు మంచి పేరు తేవాలని పిల్లలకు సూచించారు. విద్యార్థులు కొన్ని పాఠ్యాంశాలు నా ఎదురుగా చదివి వినిపించాలని అలా కొన్ని ముఖ్యమైన పాఠ్యాంశాలలోని ఘట్టాలను విద్యార్థులని అడిగి అందులో గ్రామర్ ను ఎలా పలకాలి పదాలను ఎలా పలకాలి అని కొన్ని సూచనలను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే 18 సంవత్సరాల లోపు వివాహం చేసుకోవడం చట్టరీత్యా నేరమని అలా ఎవరైనా పెళ్లిళ్లు చేయాలని చూస్తే స్కూల్ హెడ్మాస్టర్ కానీ మీ ఊరిలోని అంగన్వాడీ కార్యకర్తలకు కానీ మహిళా పోలీసులకి కానీ తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం హాస్టల్లోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి డ్రైనేజ్ వాటర్ సరిగా



వెళ్లకపోవడంతో వెంటనే పంచాయతీ సిబ్బందితో మాట్లాడి మరమత్తులు చేపించాలని తెలిపారు. హైస్కూల్లోని టీచర్లందరితో ముఖాముఖి సమావేశం నిర్వహించి హై స్కూల్ లోని పరిస్థితులను మరియు ఇంకా అవసరమయ్యే మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాడికి తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, డిఎంహెచ్వో ఈ.బి. దేవి,డి.ఈ.వో ప్రసాద్ బాబు,ఎం.ఈ.వో ధనలక్ష్మి,ఏ.వో నాగేశ్వర రెడ్డి, తాడపత్రి సబ్ యూనిట్ ఆఫీసర్ చిగురుపాటి శ్రీనివాసులు, యాడికి గవర్నమెంట్ ఆస్పత్రి డాక్టర్ పరమేష్, రాయల్ చెరువు డాక్టర్లు అప్పయ్య,దేవరాజు, హాస్పిటల్ నర్సులు, ఏఎన్ఎం కార్యకర్తలు , యాడికి పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితర అధికారులు పాల్గొనడం జరిగింది.

## త్వరలోనే కత్తిపూడి-ఒంగోలు హైవే విస్తరణ

**ఏపీ స్టేట్ బ్యూరో జనవరి 01సూర్య న్యూస్** రాష్ట్రంలో కోస్తా ప్రాంతాలను కలుపుతూ వెళ్లే కీలకమైన కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారికి విస్తరణ భాగ్యం దక్కింది. దీనిని 4, 6



వరుసలుగా విస్తరించేందుకు డీపీఆర్ తయారు చేయాలని కేంద్రం ఆదేశించింది. ప్రస్తుతం ఈ రోడ్డు 2 వరుసలుగా ఉంది. 390 కి.మీ ఉండే ఈ రహదారిలో తొలుత కత్తిపూడి నుంచి మచిలీపట్నం బైపాస్ వరకు, రెండో దశలో మచిలీపట్నం నుంచి ఒంగోలు వరకు విస్తరణ పనులు చేపడతారు. గతంలోనే పామర్రు-ఆకివీడు-దిగమర్రు జాతీయ రహదారి-165 విస్తరణ మంజూరైంది. ఇందులో పామర్రు-ఆకివీడు మధ్య 64 కి.మీ. రెండు వరుసలుగా విస్తరణ పనులు కూడా జరుగుతున్నాయి. అయితే ఆకివీడు-దిగమర్రు భాగంలో భీమవరం బైపాస్ వివాదం నెలకొంది. భీమవరానికి ఎడమవైపు వెళ్లేలా 18 కి.మీ.మేర బైపాస్‌తో ఎలైన్‌మెంట్‌ను తొలుత ఖరారు చేయగా, కొందరు స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ బైపాస్ భాగమే కాకుండా, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో ఉన్న ఆకివీడు-దిగమర్రు మొత్తం రోడ్డు విస్తరణపై స్టే వచ్చింది. ఎన్‌హెచ్ వార్షిక ప్రణాళికలో దీనికి ఏటా రూ.వెయ్యి కోట్లు మంజూరవుతున్నా.. ఎలైన్‌మెంట్ ఖరారు కాకపోవడంతో ఇప్పటివరకు పురోగతి లేకుండా పోయింది. తాజాగా భీమవరం వద్ద బైపాస్‌ను కుడివైపు (గొల్లవానితిప్ప వైపు) నిర్మించేలా ఎలైన్‌మెంట్ ఖరారు చేసినట్లు తెలిసింది.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్‌కేటి గ్రూప్స్ అధినేత దోసపాటి పిచ్చే శ్వరరావు

**మణుగూరు డిఎస్పి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పిచ్చేశ్వరరావు**






**అశ్వాపురం జనవరి0 1 సూర్య న్యూస్ :** అశ్వాపురం మండలం ఎస్ కే టి గ్రూప్స్ అధినేత దోసపాటి పిచ్చేశ్వరరావు ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు. అదేవిధంగా మణుగూరు డిఎస్పి ఆఫీసులోని డీఎస్పీ రవీందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిశాలువాతో సన్మానం చేసి, పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు.

## జనసైనికులు ప్రజలకు చేయాల్సి మంచిని అధ్యయం చేయాలి

**జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్‌తేజ**

**నూతన సంవత్సర వేడుకలకు తరలివచ్చిన జనసైనికులు**

**నూతన సంవత్సర కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన చరణ్‌తేజ**

**చిలకలూరిపేట జనవరి 01సూర్య న్యూస్ :** జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు అధ్యయం చేసి వారి పరిష్కారానికి కృషి చేయాలని జనసేన పార్టీ యువ నాయకులు మండల నేని చరణ్ తేజ అన్నారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి శుభాకాంక్షలు తెలపటానికి పెద్ద ఎత్తున





జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తరలి వచ్చారు. వారి సమక్షంలో నూతన సంవత్సర కేక్‌లను కట్ చేసిన చరణ్‌తేజ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఏడాదిలో ప్రజలు చేపట్టే ప్రతి పనికీ దేవుడు తోడుగా ఉండాలని, ఆయా పనుల్లో వారు విజయం సాధించాలని ఆకాంక్షించారు.

**జనసేనికులు పార్టీని బలోపేతం చేయాలి:-** జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ప్రజలకు చేయాల్సిన మంచిని పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని, కూటమి ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకున్న సగటు ప్రజలకు సేవ చేయటానికి,వారికి అండగా నిలిచేలా పనిచేయాలని కోరారు. నేడు గెలుపుతో పొంగిపోలేదు.. పవన్ కల్యాణ్ నడిచింది రహదారి కాదు ముళ్లదారి. అలాంటి దారిలో నెగ్గి చూపించారని వెల్లడించారు. గెలుపుతో సరిపెట్టుకుండా ప్రజల హృదయాలు గెలిచారని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల కాలంలోనే ప్రజా సంక్షేమాభివృద్ధి పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుంది చెప్పారు జనసేన పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను గ్రామా, గ్రామానా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి జనసేనపార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వీర మహిళలు, జన సైనికులు, మండలనేని అభిమానులు పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సంవత్సరంలో ప్రజలు రాష్ట్ర అభివృద్ధి పథంలో నడవాలి -ఎమ్మెల్యే ఉగ్ర

**ప్రకాశం /కనిగిరి జనవరి 01సూర్య న్యూస్** కనిగిరిలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు ఇకనంగా నిర్వహించడం జరిగింది. నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో పూజలు చేసిన అనంతరం అమరావతి గ్రౌండ్స్ కు చేరుకున్నారు.ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అమరావతి గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముగ్గుర నరసింహారెడ్డి వినూత్న కార్యక్రమానికి చేపట్టడం జరిగింది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే కార్యకర్తలు నాయకులు అభిమానులు పూల దండలు, బొకేలు, స్వీట్స్, పండ్లు తీసుకురాకుండా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి సహకరించాలని హుండీ విరాళాలు ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు అధిక సంఖ్యలో విరాళాలు ఇవ్వడం జరిగింది.శుభాకాంక్షలు తెలిపేందుకు క్యూ కట్టిన నేతలు, అభిమానులు, అధికారులుతో క్రిక్కిరిసిన అమరావతి మైదానం సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చాను అని




ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. అధికారం ఉన్న లేకపోయినా ప్రజాసేవ తన దేవమని తెలిపారు.కనిగిరిని అభివృద్ధి చేసి చూపిస్తా...కనకపట్టణంగా తీర్చిదిద్దుతా నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యాయమని తన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు.వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కూటమి శ్రేణులు, అభిమానులు, ఖో-ఖో క్రీడాకారులు, బధిరులు, ఉదయం 8 గంటల నుంచి తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో వచ్చి ఎమ్మెల్యే ఉగ్రకు శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన హుండీలో మొదటగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50వేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన వారు ఎవరికి తోచిన సహాయం వారు అందజేసి ఉగ్రనరసింహారెడ్డి చేపట్టిన కార్యక్రమంకు బాసటగా అభివృద్ధికి అండగా ఉంటామని విరాళాలు రూపంలో తెలియజేశారు.శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ప్రజానీకానికి, కూటమి శ్రేణులకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, అధికారులకు, పోలీస్, మునిసిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

సూర్య
గురువారం 02 జనవరి, 2025

## కంచర్ల శ్రీనివాసరావు కి నూతన సంవత్సర
# శుభాకాంక్షల వెల్లువ


**చిలకలూరిపేట జనవరి 01సూర్య న్యూస్** మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అనుంగా అనుచరుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ టిఎన్ టి యూసి నాయకులు




కంచర్ల శ్రీనివాసరావు కి నియోజవర్గంలో ఉన్న కార్మికులు కార్మిక సంఘ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు తెలుగుదేశం పార్టీ బీసీ సంఘాల నాయకులు , ఎస్సీ సెల్ విభాగంతో పాటు , వివిధ హెూదా లోని టిడిపి నాయకులు పట్టణ ప్రముఖులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం నాడు కంచర్ల శ్రీనివాసరావు నివాసానికి చేరుకుని ఆయనకు దుశ్యాలవాలతో సత్కరించి పూలమాలలు వేసి , బొకేలు అందజేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేయడానికి విచ్చేసిన వారికి కంచల శ్రీనివాస నివాసం వద్ద అల్పాహార విందు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సంతోషాల మధ్య ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ ఏడాది అందరి కోరికలు ఆకాంక్షలు నెరవేరాలని నూతన కార్యక్రమాలు విజయవంతంగా జరగాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## అభిమానులు శ్రేయోభిలాషుల మధ్య
# నూతన సంవత్సర వేడుక జరుపుకున్న మేడా శ్రీనువాస్

**రాజమహేంద్రవరం సిటీ జనవరి 01సూర్య న్యూస్:** మేడా రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో అభిమానులు , పార్టి సెక్యూలర్స్ , శ్రేణుల మధ్య మేడా శ్రీనివాస్ అత్యంత కోలా హలంగా నూతన సంవత్సర వేడుక జరుపుకున్నారు. జనాలు తండోప తండాలుగా ఉదయం నుండి, మధ్యాహ్నం వరకు మేడా శ్రీనివాస్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తో వారి అభిమానాన్ని చాటు కున్నారు . మేడా ను కలిసిన పెద్దలు , తల్లులు, అక్క చెల్లిళ్ల నీకు అధికారం దక్కిన నాడే అంటరానితనం నిర్మూలింపబడి సమ సమానత్వం అమలు జరుగుతుందన్నారు. సంపద అన్ని వర్గాల ప్రజల దరికి చేరుతుందని ఉద్విఘ్న బరితంగా మేడా శ్రీనివాస్ ను ధీవించి ఆశీర్వదించారు.వేద బ్రాహ్మల ఆధ్వర్యంలో మేడా శ్రీనివాస్ కు వేదాఆశీస్సులు తో ధీవించారు. అనంతరం మేడా ను పూల బుకేలతోను, పూల దండలు తోను , దుసశాలువాలు తోను సత్కరినించి వారి అభిమానాన్ని చాటుకున్నారు . ఈ కార్యక్రమంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ లంక దుర్గా ప్రసాద్ , సిమ్మా దుర్గారావు , పెండ్యాల కామరాజు , ఎం డి హుస్సేన్, డి వి రమణ మూర్తి , కొత్తపల్లి భాస్కర రామం, దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , దుడ్డే త్రినాధ్ , కొల్లి సత్యనారాయణ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , మాసా అప్పాయమ్మ , వాడపల్లి జ్యోతిష్ , బత్తెన వెంకటేశ్వరరావు, బత్తెన శివన్నారాయణ , గొల్లపూడి సాగర్ తో బాటుగా అడ్డాల భాస్కర్ (సి టి ఆర్ ఐ బాచి), బేతాల శ్రీనివాసరావు, కొవ్వూరి శ్రీనివాస రెడ్డి , బత్తుల సత్యనారాయణ, కొల్లిమళ్ళ శ్రీనివాసరావు, గోదావరి క్లాత్ వర్కర్స్ యూనియన్ సభ్యులు , ఆర్యాపురం ఆటో కార్మిక యూనియన్ సభ్యులు తదితరులు అధిక సంఖ్య లో పాల్గొనియున్నారు.





## ఘనంగా సూర్య వెలుగు
# క్యాలెండర్ ఆవిష్కరణ

**పెనుకొండ జనవరి 01 సూర్య న్యూస్** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆయన స్వగృహం నందు నూతన సంవత్సరం సందర్భంగా టిడిపి



హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కే పార్థసారథి,చేతుల మీదుగా సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,సూర్య వెలుగు పత్రిక అనంత ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.


# అంగరంగ వైభవంగా కొల్లాపురమ్మ వేడుకలు

### శాస్త్రోక్తం గా వేద పండితుల పూజా కార్యక్రమాలు ...పిల్లనగ్రోవులు, చెక్కభజన,కోలాటాలతో మార్మోగిన అమ్మవారి సన్నిధి

### సేవా కార్యక్రమాలను బేష్షుగ్గా నిర్వహించిన వలసా రెడ్డి కుటుంబీకులు

**చిన్నగొట్టిగల్లు జనవరి01 సూర్యన్యూస్:** చిన్నగొట్టిగల్లు మండలం, రంగన్న గారి గడ్డ పంచాయతీలో వెలసిన కొల్లాపురమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం వలసారెడ్డి కుటుంబీకుల ఆధ్వర్యంలో అమ్మవారి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆనవా యితీగా నిర్వహిస్తున్న కొల్లాపురమ్మ వేడుకలు ఈసారి నూతన సంవత్సరం సందర్భంగా అమ్మవారి వేడుకలల్లో పాల్గొన్న భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ దర్శన భాగ్యం కల్పించారు . రాష్ట్ర నలుదిశలా దాదాపు 12 వేల మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని పునీతుల య్యారు. శాస్త్రోక్తంగా పూజ కార్యక్రమాలను నిర్వహించిన వేద పండితులు ఆశీర్వచనాలతో భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించి ప్రసాదాలను అందించారు. పిల్లనగ్రోవులు చెక్కభజన కోలాటాలతో భక్తులకు కన్నులు విందు చేసేలాగా అమ్మవారి సన్నిధి మారుమోగింది. భక్తుల సౌకర్యార్థం కోసం వలసారెడ్డి శివ ప్రసాద్ రెడ్డి అన్నదాన కార్యక్రమాలుతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. భక్తులు కోరిన కోర్కెలను తీర్చే కొంగుబంగారంగా ఉన్న కొల్లాపురమ్మను దర్శించడంతో తమ జన్మ సార్ధకమైందని భక్తులు తమ ప్రగాఢ విశ్వాసాన్ని వెల్లడించారు.





## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...
# వృద్ధులకు దుప్పట్లు పంపిణి



**అశ్వాపురం జనవరి01 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కాల్వ బజార్ శిరిడి సాయిబాబా ఆలయంలో మణుగూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు నల్లగట్ల సత్య ప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మణుగూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు నల్లగట్ల సత్య ప్రకాష్ మాట్లాడుతూ మణుగూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలోనంబూరు ఎంకన్న,ఇసంపల్లి కృష్ణ, నల్లగట్ల అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మారెడ్డి సోదరులకు నూతన సంవత్సర
# శుభాకాంక్షలు తెలిపిన మిద్దె.మురళి

**తొండూరు జనవరి 01 సూర్య న్యూస్** తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ని తొండూరు మండల పరిశీలకులు మారెడ్డి భరత్ రెడ్డి ని వారి నివాసంలో కలిసిన టీడీపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షులు మిద్దె.మురళి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా మురళి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మీరు మీ కుటుంబ సభ్యులు అందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వెలుగొందాలని మీరు మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని సుఖ సంతోషాలతో శుభ సౌభాగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మిద్దె. వేణుగోపాల్, జంగం బాలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఘనంగా
# దేపంగి వెంకటరమణ బర్త్ డే వేడుకలు

**అశ్వాపురం జనవరి01 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామానికి చెందిన దేపంగి వెంకటరమణ( మాదిగ జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు) పుట్టినరోజు వేడుకలు బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఘనంగా జరిగినాయి. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పా యం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెంకటరమణ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, వారి కుటుంబం అష్ట ఐశ్వర్యాలతో నిండా నూరేళ్లు వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, మాజీ జిల్లా కో ఆప్షన్ ఎండి షరీఫుద్దీన్, మాజీ సర్పంచ్ పోడియం అనిల్, బొబ్బల నాగేశ్వరరావు, నెహ్రూ, మురళి, రావులపల్లి వెంకట నరసయ్య, లడ్డుతదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి శంకరనారాయణ
# జన్మదిన వేడుకలు

**పెనుకొండ జనవరి 01 సూర్య న్యూస్** మాజీ మంత్రి సీనియర్ వైసీపీ నాయకులు మాలగుండ్ల శంకరనారా యణ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని మడకశిర రోడ్డు లో ఉన్న ఆయన స్వగృహంలో కార్యక్రమం నిరాడంబ రంగా జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు తరలి వచ్చారు. కేక్ కటింగ్ తోపాటు పూల హారాలు శాలువాలు బొకెలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దాదాపు 2వేల మంది కి పై దాకా పార్టీ శ్రేణులు తరలి వచ్చారు. ముందుగా సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించిన మాజీ మంత్రి శంకరనారాయణ,నూతన సంవత్సర వేడుక ఒక వైపు కాగా ఆయన జన్మదినం కావడంతో శు భాకాంక్షలు తెలపడానికి క్యూ కట్టారు. వచ్చిన వారికి భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు రాంమోహన్ రెడ్డి, వెంకటరత్నం, పాటూరి శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, శ్రీరాములు, డాక్టర్ బాషా, ఫరుక్,ప్రభాకర్ రావు, నూర్ మహ్మద్, టెంపో శీన, వెంకట్రామిరెడ్డి, లక్ష్మి నరసప్ప, కలిపి శీన, రాజ్ గోపాల్, సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.









## మంత్రి సవితమ్మ చేతుల మీదుగా సూర్య వెలుగు
# క్యాలెండర్ల ఆవిష్కరణ

**పెనుకొండ జనవరి 01 సూర్య న్యూస్** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, చేతుల మీదుగా సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, సూర్య వెలుగు పత్రిక అనంత ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.



# సూర్య వెలుగు క్యాలెండర్ ఆవిష్కరించిన : గోనెగండ్ల సీఐ

### ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి జర్నలిజం :సీఐ ఏ గంగాధర్

**గోనెగండ్ల జనవరి 01 సూర్య న్యూస్** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం సమాజానికి నూతన విషయాలను తెలియజేసే కీలక పాత్ర జర్నలిస్టులు ని గోనెగండ్ల సీఐ ఏ గంగాధర్ తెలిపారు. గోనెగండ్ల స్థానిక పోలీస్ స్టేషన్ నందు బుధవారం సూర్య వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక 2025నూతన సంవత్సరం క్యాలెండర్ గోనెగండ్ల సీఐ ఏ గంగాధర్ , గోనెగండ్ల టిడిపి కన్వీనర్ నజీర్ , మండల ప్రధాన కార్యదర్శి తిరుప తయ్య నాయుడు , అల్వాల సర్పంచ్ డాక్టర్ భాష ,చేతుల మీదగా ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్య వెలుగు తెలుగు జాతీయ దినపత్రికకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఆయన అన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజా నిజాలను నిగ్గు తేర్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల సూర్య వెలుగు రిపోర్టర్ ఖాసిం వలి,, సీనియర్ విలేకరులు దండు కాజా, మునిస్వామి, ఈశ్వర్, గౌస్ ,కరుణాకర్, కిరణ్, ఖలీల్, అక్బర్, జయన్న, శ్రీనివాసులు, షఫీ, గోపాల్, వీర నాయుడు, భాష, విలేకరులు పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

# ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల డిసెంబర్ 31సూర్య న్యూస్** శింగనమల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024వ సంవత్సరంలో ఎదురైన చేదు జ్ఞాపకాలను చెరిపి వేసి 2025 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆమె ఆకాంక్షించారు. ఉప్పొంగిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తమ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, సుఖ సంతోషాలు చేకూరాలన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులకు చిన్న విజ్ఞప్తి చేశారు. పండ్లు, పూలహారాలు, బొకేలు, శాలువాలు తీసుకొని రాకూడదని మనవి చేశారు. వాటికి బదులుగా నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ లను తీసుకవస్తే అవి పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు.

### భక్తులు అధికారిక వెబ్ సైట్ మాత్రమే

# వినియోగించుకోవాలి

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 01 సూర్య న్యూస్** శ్రీశైలం దేవస్థానం వసతిని ముందస్తుగా రిజర్వు చేసుకునేందుకు భక్తులు దేవస్థానం అధికారిగా వెబ్ సైట్ మాత్రమే వినియోగించుకోవాలని ఆలయ అధికారుల ఉత్తర్వుల మేరకు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల అర్జత సేవలను, దర్శనం టికెట్లను ముందస్తుగా పొందేందుకు దేవస్థానం విధానాన్ని రూపొందించింది. వసతిని ఆన్లైన్లో తీసుకునేందుకు మరియు అన్ని అర్జిత సేవా టికెట్లు స్వామి అమ్మ వార్ల స్పర్శ దర్శనం టికెట్లు, శీఘ్ర, అతి శీఘ్ర మొదలైన అన్ని టికెట్లను ఆన్లైన్లో పొందేందుకు భక్తులు దేవస్థానం అధికారిగా www. srisaila Devastanam. Org. gov. in లను లేదా దేవాదాయ శాఖ అధికారిక వెబ్ సైట్ www.aptemplels.ap.gov.in లను మాత్రమే వినియోగించుకోవలసినదిగా కోరుతున్నారు. దేవస్థానము మరియు దేవాలయ శాఖ వెబ్ సైట్ కాకుండా భక్తులు ఇతర నకిలి వెబ్ సైట్లను నమ్మి మోస పోవద్దని తెలిపారు. ఇతర వివరములను దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నెంబర్లు 8333 901351/52/53 లను సంప్రదించవచ్చును.

### ఘనంగా బిగ్ టీవీ సీనియర్ జర్నలిస్టు బాబా ఫక్రుద్దీన్

# పుట్టినరోజు వేడుకలు

**తదనంతరం సూర్య వెలుగు క్యాలెండర్ల ఆవిష్కరణ**

**సోమందేపల్లి జనవరి 01 సూర్య న్యూస్** మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు యువకుడు ఉత్సాహవంతుడు బాబా హక్రోద్దీన్ జన్మదిన వేడుకలు జేమ్స్ గ్రూప్





కార్యాలయంలో ఆయన పుట్టినరోజు వేడుకలు మురళీధర్ నాయుడు, జాకీర్ హుస్సేన్, యుడి కుళ్లాయప్ప సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తదనంతరం సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూర్య వెలుగు పత్రిక అనంత ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ శ్రీనివాసులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి యు డి కుళ్లాయప్ప, మురళీధర్ నాయుడు, జాకీర్ హుస్సేన్, లీగల్ పాయింట్ జర్నలిస్టు మధుసూదన్ రెడ్డి, ఎస్సీ ఘనగిరి ఆంజనేయులు, సీనియర్ జర్నలిస్ట్ బి ఆర్ కె న్యూస్ రిపోర్టర్ రఘు గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

### నిస్వార్థ సేవకు నిలువెత్తు రూపం

# డాక్టర్ హేమలత


**అనంత ఉమ్మడి బ్యూరో జనవరి 01 సూర్య న్యూస్ :** అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత నీతి, నిజాయతీ, నిబద్ధత, నిస్వార్థ సేవకు ప్రతిరూపంగా నిలుస్తున్నారని అనంతపురం జర్నలిస్టుల నేత బడా శ్రీనివాసరెడ్డి అన్నారు.



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆంధ్రప్రదేశ్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా కొనసాగుతున్న డాక్టర్ హేమలతకు ఐఎంఏ-2025 జాతీయ స్థాయి అవార్డు ప్రకటించారు. గత నెల 27న హైదరాబాద్ లో జరిగిన జాతీయ స్థాయి సదస్సులో అవార్డు అందుకున్నారు. అనంతరం ఆమె తిరిగి అనంతపురం చేరుకున్నారు. బుధవారం ఆమెను జర్నలిస్టుల నేత బడా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఒకవైపు ఐఎంఏ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే.. మరోవైపు అనంతపురం పెద్దాస్పత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు కావాల్సిన సౌకర్యాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటూ, ఆస్పత్రి అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషిని కొనియాడారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆస్పత్రికి కావాల్సిన లక్షలు, కోట్లు విలువయ్యే అనేక రకాల యూనిట్ల స్థాపనకు డాక్టర్ హేమలత చేస్తున్న ప్రయత్నాలను ఆయన గుర్తు చేశారు. ఇంకోవైపు వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి డాక్టర్ హేమలత చూపుతున్న చొరవ మరచిపోలేమని పేర్కొన్నారు. ఇప్పటికీ జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు ఎన్నో అందుకున్న ఆమెకు మళ్లీ జాతీయ స్థాయి అవార్డు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. జాతీయ స్థాయిలో అనంతపురం జిల్లా కీర్తిని చాటిచెప్పిన డాక్టర్ హేమలత.. భవిష్యత్ లో మరిన్ని అవార్డులు అందుకోవడంతో పాటు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన రిపోర్టర్లు పూర్ణిమ, ఖాజీ హిదాయతుల్లా, బాబా ఖాన్, దాదు, షాహిద్, గౌరాపురం బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వి ఇంట ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**కర్నూలు జనవరి 01సూర్య న్యూస్** నూతన సంవత్సరం 2025 ను పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే సెక్యులర్ లీడర్



మరియు కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి మరియు ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షురాలు విజయ మనోహర్ గార్లు కర్నూల్ నగర ప్రజలకు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం నుంచి వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన 33 వార్డులకు చెందిన నాయకులు కార్యకర్తలు



ఇలా నాయకులు ప్రజలు పార్టీలకతీతంగా భారీ సంఖ్యలో హాజరై ఎస్వీ దంపతుల కు నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్వీ దంపతులు వారిని పేరుపేరునా పలకరిస్తూ మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఎస్వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ ఆయురారోగ్య మరియు సకల సంతోషాలను



కలుగజేయాలని తెలిపారు కర్నూల్ నగరం నుంచే కాక జిల్లావ్యాప్తంగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

### అద్భుత అలంకరణ...

# వెల్ కామ్ అంటూ వాడపల్లి











**ఆత్రేయపురం జనవరి 01సూర్య న్యూస్ :** వివిధ రకాల పళ్ళు పువ్వుల తో 2025 కొత్త సంవత్సరం అలంకరణతో వాడపల్లి వెంకన్న ఆలయం కళకళలాడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి ఏడువారాల వెంకన్న ఆలయం బుధవారం జనవరి ఫస్ట్ రోజున భక్తులతో సందడిగా మారింది. 2025 కొత్త సంవత్సరం వెల్ కామ్ అంటూ ఆలయం వారు పూలతో అలంకరించిన అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి .వెంకటేశ్వర స్వామి ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు ఆలయ అలంకరణలు చూసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరావు, ఈ 2025 సంవత్సరం ప్రతి ఒక్కరు ఆ వెంకటేశ్వర స్వామి దయవల్ల సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

### ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ నివాస వద్ద

# నూతన సంవత్సర వేడుకలు

**చిలకలూరిపేట జనవరి 01సూర్య న్యూస్** వైఎస్ఆర్సిపి నాయకులు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ నివాసం వద్ద 31వ తేదీ 12 గంటల నుండి నూతన సంవత్సర వేడుకలు



ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర సందర్భంగా బుధవారం ఉదయం నుండి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు నాయకులు మరియు రాజశేఖర్ అభిమానులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి భారీ కేకును కట్ చేయించారు. కేకులు కట్ చేసి పార్టీ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు చిలకలూరిపేటకు చెందిన నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొని ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

### నూతనోత్సాహంతో ప్రభుత్వ పథకాలను

# సమర్ధవంతంగా అమలు చేద్దాం

**కలిసి కట్టుగా అడుగులు వేద్దాం :జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ )జనవరి 01సూర్య న్యూస్:** నూతన సంవత్సర వేళ ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను, ప్రజా ప్రయోజన పథకాలను అమలు చేయడంలో





నూతనోత్సాహంతో పని చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో సాదాసీదాగా నూతన సంవత్సర వేళ అభినందనలు అందజేసేందుకు తనను కలిసిన అధికారులతో కలెక్టరు మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు అమలు చేయడం జరుగుతోందనీ, వాటిని విజయవంతంగా ప్రజలకి చేరవేయడం లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. నూతన సంవత్సర దినోత్సవ స్ఫూర్తితో సమిష్టిగా పని చెయ్యడం ద్వారా జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా సమిష్టిగా అడుగులు వేద్దాం అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా కలెక్టర్ ను కలిసిన వారిలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్డీఓ లు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, ఇతర శాఖల అధికారులు, అధికార, అనధికారులు కలవడం జరిగింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందిన కారణంగా సంతాప దినాలు నేపధ్యంలో ఆడంబరాలకు దూరంగా నూతన సంవత్సర కార్యక్రమాన్ని నిర్వహించారు.

### సింహాద్రిపురం లో ఏపీఎస్ ఆర్టీసీ

# పునః ప్రారంభం

**సింహాద్రిపురం జనవరి 01 సూర్య న్యూస్:** సింహాద్రిపురంలో బుద్దయపాలెం సమీపంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో నూతనముగా ఏపీఎస్ఆర్టీసీ కార్గో సర్వీస్ మరియు హనుమాన్ ప్రింటర్స్



షాపును బిజెపి కడప జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ సింహాద్రిపురం లో ఏపీఎస్ఆర్టీసీ కార్గో సర్వీస్ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే టికెట్ బుకింగ్ సదుపాయం కూడా ఇక్కడ ఉన్నాయి అని అయన అన్నారు. అలాగే ధర్మవరం బస్సు సర్వీస్ ను సింహాద్రిపురం నుండి పున ప్రారంభించాలని ఆయన ఆర్టీసీ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఈ శ్రీనాథ్ రెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యులు ద్వారకానాథ్ రెడ్డి ,బిజెపి నాయకులైన మీసేవ లక్ష్మి రెడ్డి బాలకృష్ణ అమర్నాథ్ రెడ్డి బాబు రెడ్డి , నవీన్, ప్రకాష్ రెడ్డి, అప్ప స్వామి, రామాంజనేయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కు అభినందనలు వెల్లువ

**ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపిన మంత్రి దుర్గేష్**

**రాజమహేంద్రవరం (సిటీ) నిడదవోలు జనవరి 01: సూర్య న్యూస్:** కొత్త సంవత్సరంలో రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేసి సరికొత్త ఆంధ్ర ప్రదేశ్ ను నిర్మించుకుందామని ప్రజలందరికీ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. బుధవారం నిడదవోలు లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ ను వేద మంత్రోచ్ఛరణల మధ్య వేదపండితులు ఆశీర్వదించారు. అనంతరం మంత్రి దుర్గేష్ ప్రజలతో కలిసి న్యూ ఇయర్ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల ప్రభుత్వ అధికారులు, మీడియా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు మంత్రి దుర్గేష్ కు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ తో కరచాలనం చేసిపలువురు ఫోటోలు దిగారు. పలువురు అభిమానులు మంత్రి దుర్గేష్ తో సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి చూపారు. ఈ



సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలుపుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పని చేద్దామని అధికారులు, నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. త్వరలోనే



రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలు చూస్తారని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా న్యూ ఇయర్ క్యాలెండర్లను మంత్రి ఆవిష్కరించారు.

సూర్య

గురువారం 02 జనవరి, 2025

## మాల ధరించిన స్వాములను దర్శించుకున్న చెన్నకేశవరెడ్డి

**పామిడి జనవరి 01సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి మాల ధరించిన శివం స్వాములు అయ్యప్ప స్వాములు పెన్నా నది ఒడ్డున శిరిడి సాయిబాబా దేవాలయం నందు పూజా కార్యక్రమాలు చేస్తూ బిక్షటన చేస్తున్న సంగతి తెలుసుకొని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల చెన్నకేశవరెడ్డి షిరిడి సాయినాధుని దర్శించుకుని మాల ధరించిన వారితో ఇక్కడ ఎంతమంది ఉన్నారు స్వాములు మీకు ఏమైనా కోసం స్వచ్ఛందంగా ఎన్ని జన్మలైనా మీరు ఇక్కడ ఉన్నటువంటి స్వాములు ప్రతి సంవత్సరం మాల మాలదరణ చేస్తున్నారంటే గత జన్మలో చేసుకున్న పుణ్యమానారు కార్తీకమాసం వచ్చిందంటే పామిడి పట్టణంలో చాలామంది మాల ధరించిన వారు వందలాదిమంది భక్తి మార్గంలో ఉండటం పామిడి పట్టణానికి గర్వకారణమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,కాసిం, నగేష్ యాదవ్, మాల ధరించిన స్వాములు పాల్గొన్నారు.



### 19 వార్డ్ ఇంచార్జ్ కోడూరు జగదీష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నంద్యాల నియోజకవర్గ

## కూటమి నాయకులు

**నంద్యాల జనవరి 01సూర్య న్యూస్** పట్టణంలోని పలు వార్డుల్లో ఉన్న కూటమి నాయకులు మిత్రులు శ్రేయోభిలాషు వార్డు మరియు కార్యకర్తలు కలిసి 19 వార్డు



ఇంచార్జ్ కోడూరు జగదీష్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కోడూరు జగదీష్ మాట్లాడుతూ నంద్యాల యువత,19 వార్డ్ ప్రజలు నాపై చూపుతున్న ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తనను కలవడానికి వచ్చిన,కార్యకర్తలతో సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాగభూషణం, మాజీ సర్పంచ్ భాస్కర్ ,జనసేన శ్రీలం శ్రీకాంత్, విద్యా కమిటీ చైర్మన్ నాగార్జున ,పలువురు టిడిపి నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

### పదవి విరమణ చేసిన ఉపాధ్యాయునికి

## ఘన సన్మానం

**గుంతకల్ :** గుంతకల్ మండలం నాగసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణ పొందిన బాబా ఫక్రుద్దీన్ ని ఉపాధ్యా



యులు, పాత్రికేయులు, మిత్రులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడు తూ ఉన్నస్థానం నుంచి ఉన్నతమైన స్థానానికి చేర్చే దైవమే ఉపాధ్యాయుడు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర. కొందరు మాత్రం బడికి వచ్చామా వెళ్ళామా అన్నట్టు ఉంటారు. వృత్తి బాధ్యత నిర్వర్తించడాన్నే భారంగా భావిస్తుంటారు. కానీ ఆయనకు మాత్రం వృత్తి కన్నా విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం అంటారు. వృత్తిపట్ల నిబద్ధతతో పనిచేసి విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చరు. తండ్రి ని కోల్పోయి చదువుకు దూరంగా ఉన్న విద్యార్థులకు అండగా ఉంటూ వారు డిగ్రీ చదివే వరకు తోడుగా వున్నారని మాకు గురువు మాత్రమే కాదు దేవుడు అంటు పూర్వ విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన చేసిన సేవలను కొనియాడుతూ తోటి ఉపాధ్యాయులు లెజెండ్ గా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో నాగసముద్రం జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు, పాత్రికేయులు రాచేపల్లి శ్రీనివాసులు, శివ ప్రసాద్, రమణ రెడ్డి, అబ్రహం,సూరి,పీటర్ విజయ్, మధు,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### గాయపడిన కానిస్టేబులుకు మెరుగైన

## వైద్యం అందించాలి

**జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

**విజయనగరం :** విజయనగరం జిల్లా గంట్యాడ మండలం గ్రీన్ ఫీల్డ్ హైవే సమీపంలో డిసెంబరు 30న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆర్మ్ డ్ రిజర్వు



కానిస్టేబులు పి.శ్రీనివాసరావు విజయనగరం పట్టణంలోని తిరుమల మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు.

### ఇందిరమ్మ గృహాల సర్వేలో దరకాస్తుదారుల...

# సమస్యలను పరిష్కరించాలి

**సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్**

**భద్రాద్రికొత్తగూడెం :** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో దరఖాస్తుదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికే ఐదు లక్షలు ఇస్తామని ప్రకటిస్తుంది తప్ప ఆచరణలో అనేక కోర్రీలు పెడుతుందని ఆయన విమర్శించారు. నిరుపేదప్రజలు సర్వేలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారనీ, అధికారులు సైతం కొంతమంది దురుసుగా మాట్లాడుతుండడం బాధాకరమనీ ప్రజా ప్రతినిధులు కూడా తమ ఇంట్లో ఆస్తినిచ్చినట్లుగా దరఖాస్తుదారులతో మాట్లాడు తుండడం హాస్యాస్పదమనీ ఆయన అన్నారు. వీటన్నిటికీ రానున్న కాలంలో ప్రజలు సరైన బుద్ధి చెబుతారనీ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిరుపేదల విషయంలో ప్రజా ప్రతినిధులు అయినా అధికారులైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదనీ,మాట తుళ్ళితే తప్పకుండా ప్రజాక్షేత్రంలో నిలదీస్తామనీ



ఆయన హెచ్చరించారు. ప్రజలు సైతం దురుసుగా మాట్లాడే అధికారులను ప్రజాప్రతినిధులను ఎప్పటికప్పుడు నిలదీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అట్లాగే ఇందిరమ్మ ఇండ్ల పేర్లు మిస్సయిన వారిని తప్పులు పడ్డవారిని,తప్పులు సరిదిద్దాలి,రీ సర్వే నిర్వహించాలి. సర్వే తేదీ పొడిగించాలి. ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో ఎడిటింగ్ అవకాశం కల్పించాలి,ఆన్లైన్ చేయడంలో లోపాల మూలంగా పేర్లు ఎంటర్ కాని వారినుండి నూతన దరఖాస్తులు స్వీకరించాలి,నూతన దరఖాస్తుదారుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్ కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి,మున్సిపాలిటీ ఏరియాలో ఇందిరమ్మ ఇండ్ల సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలనీ లేకపోతే ఈ సమస్యల సాధన కోసం పోరాటం ఉధృతం చేస్తామనీ,ప్రధానమైన డిమాండ్స్ అన్నీ ప్రభుత్వం కచ్చితంగా పరిష్కరించాలనీ ఆయన అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కు సమర్పించారు.

### ఏపీటీఎఫ్(1938) విజయనగరం జిల్లా శాఖ

## క్యాలెండర్ ఆవిష్కరణ


**బొబ్బిలి :** 80 ఏళ్ల చరిత్ర కలిగి,కీర్తిశేషులు మార్పు బాల కృష్ణమ్మ ఆశయాలకు అనుగుణంగా సమాజ శ్రేయస్సు, విద్యా ప్రగతి,ఉపాధ్యాయ సంక్షేమం లక్ష్యాలుగా ఉద్యమాలే ఊపిరిగా నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) విజయనగరం జిల్లా శాఖ నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను బొబ్బిలి శాసనసభ్యులు ఆర్.వి.ఎస్.కె కె రంగారావు (బేబీ నాయన)చేతుల మీదుగా ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా బేబీ నాయన,మాట్లాడుతూ లిసుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగి, కామ్రేడ్ మార్పు బాలకృష్ణ అడుగుజాడల్లో నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించడం సంతోషదాయకమని"లి అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు మడక బలరాం నాయుడు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి వెంకట నాయుడు,జిల్లా ఉపాధ్యక్షులు గంట సత్యనారాయణ,సిహెచ్ రామారావు,బొబ్బిలి మండల శాఖ గౌరవ అధ్యక్షులు టి భాను ప్రకాష్ ప్రధాన కార్యదర్శి బి సుధాకర్ రఘురాం, తెర్లాం మండల శాఖ ప్రధాన కార్యదర్శి కె గోపాలకృష్ణ నాయుడు,గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయులు కోట శ్రీధర్,ఎస్.ఎస్.ఎన్ రమేష్,ధనుంజయ రాజు మరియు బొబ్బిలి ప్రాంతీయ మండలాలైన బొబ్బిలి, రామభద్రపురం, బాడంగి, తెర్లాం, దత్తి రేజేరు మండలాల బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు



### నూతన సంవత్సర క్యాలెండర్‌ను...

## ఆవిష్కరించిన ఎమ్మెల్యే వసంత

**గొల్లపూడి :** ఎన్టీఆర్ జిల్లా,మైలవరం నియోజకవర్గం,జి.కొండూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు అంకెం.సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు. వెంకటేశ్వర రావు (బుల్లి) రూపొందించిన నూతన ఆంగ్ల ఏడాది 2025 క్యాలెండర్ ను,మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆవిష్కరించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని, శాసనసభ్యుని వారి కార్యాలయంలో,ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని టీడీపీ నాయకులు మంగళవారం ప్రత్యేకంగా కలిసి,నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ పాలనలో ఏపీ పురోగమిస్తుందని, శాసనసభ్యులు కృష్ణప్రసాదు పేర్కొన్నారు. నూతన ఏడాదిలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటు మహిళా కార్యదర్శి అంకెం.ఇందిరా ప్రియదర్శిని,టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### 31వ తేదినే పింఛను అందజేసిన

## టిడిపి నాయకులు

**కొండపల్లి :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు ఆధ్వర్యంలో, పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పెద్ద పేట



వేసింది. నూతన సంవత్సరం జనవరి ఒకటో తారీకు సెలవు రోజు కాబట్టి ఒకరోజు ముందుగానే, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ, మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో మేరకు,కొండపల్లి మున్సిపాలిటీ చైర్పర్సన్ చెన్నబోయిన చిట్టి బాబు ఆధ్వర్యంలో, మరియు 212 బూత్ కన్వీనర్ పులి దాసు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెన్నబోయిన చిట్టి బాబు మాట్లాడుతూ..,జనవరి ఒకటో తేదీ నూతన సంవత్సర సందర్భంగా ఒకరోజు ముందుగానే, డిసెంబర్ 31న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీకి కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మన రాష్ట్రం ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 212 బూత్ కన్వీనర్, భీమరాజు గుట్ట ఇబ్రహీంపట్నం,పులి దాసు, ఆర్ఎంపీ డాక్టర్ దాస్, నల్లమోతు సుందరం, టిడిపి కార్యకర్త కోటేశ్వర భీమరాజు గుట్ట ఐదో సచివాలయం విఆర్ఓ సుభాని, మరియు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 2025 కేలండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

**ఐతవరం :** ఎన్టీఆర్ జిల్లా,మైలవరం పట్టణానికి చెందిన, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక.లితీష్ రూపొందించిన న్యూ ఇయర్ 2025 కేలండర్ ని, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ఐతవరంలోని,తన స్వగృహంలో మంగళవారం ఆవిష్కరించారు. కేలండర్ ని రూపొందించిన లంకా లితీష్ ని శాసనసభ్యులు కృష్ణప్రసాదు ప్రత్యేకంగా అభినందించారు. నూతన ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



### విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం దిశగా...

# ప్రయాణించాలి : కరస్పాండెంట్ మహేష్

**నూతన సంవత్సరానికి వినూత్నంగా స్వాగతం పలికిన విద్యార్థులు**

**నడిగూడెం :** విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా అడుగులేయాలని మండల కేంద్రం లోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మహేష్ ప్రిన్సిపాల్ సులోచనలు అన్నారు. పాఠశాల లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కొత్త సంవత్సరంలో నూతన ఆలోచనలతో ముందుకు సాగాలని అనుకున్న లక్ష్యం సాధించడం కోసం విద్యార్థుల కష్టపడి చదవాలని సూ చించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు 2025 ఆకృతి లో కూర్చొని నూతన సంవత్సరానికి వినూత్న గా స్వాగతం పలికారు. అంతకు ముందు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య, సైదులు, హర్ష, రాంబాబు, లక్ష్మి, మల్లిక, రమ్య, వైదేహి, రజియా, నాగమణి, దీన, త్రివేణి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



